1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం జులై 25, 2024 www.navatelangana.com

నేడు మూసీ కాలువలకు నీటి విడుదల

నవతెలంగాణ- కేతపల్లి

నేడు మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు నేడు నీటిని విడుదల చేయనున్నట్టు ఏఈ ఉదయ్ కుమార్ చెప్పారు. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడంతోమూసీ ఆయకట్టుకు ప్రస్తుత వానకాల సీజన్ పంట పొలాల సాగుకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టు నీటి విడుదలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా 641.80 అడవులకు చేరింది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 4.46 టిఎంసిలు కాగా ప్రస్తుతం 3.64 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ఎగువ నుంచి 1365 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులకు వచ్చి చేరుతుందని డామ్ ఇంజనీర్ ఏఈ ఉదయ్ కుమార్ చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయికి చేరడంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అధికారులు అన్నారు.

మంగళపల్లిలో కొనసాగుతున్న వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఒగోడు పీహెచ్సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం కొనసాగుతుంది. గ్రామంలో బుధవారం 71 మంది శిబిరానికి హాజరు కాగా 26 మందికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. 44 మంది నుండి రక్త నమూనాలను సేకరించారు. మరో ముగ్గురిని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. అదేవిధంగా గ్రామంలోని మురికి కాలువలు, నీటి నిలువల వద్ద యాంటీ లార్వల్ పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పర్వేజ్, హెచ్ ఈ ఓ రాపోలు రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మూతబడిన పాఠశాలలు... తెరుచుకునేనా..?



రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడ్తామని,2024-25 నూతన విద్యా సంవత్సరంలో మూతబడిన బడులను తెరిపించేందుకు క్షేత్ర స్థాయిలో జాబితా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. మూతబడిన పాఠశాలలు ప్రారంభంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి పంచాయతీలోనూ ప్రభుత్వ పాఠశాల ఉండాలని, కొత్త పంచాయతీల్లో కూడా ఉండేలా ప్రభుత్వం దృష్టి సారించిందని అధికారులు చెప్పారు. కానీ మండలంలో మూతబడిన ఏ ఒక్క పాఠశాలను కూడా తిరిగి ప్రారంభించలేదు.

- మండలంలో 17 పాఠశాలలకు తాళాలు
- మూతబడిన 10 గిరిజన తండాల పాఠశాలలు
- గణనీయంగా తగ్గిన విద్యార్థుల సంఖ్య
- ఒక్క పాఠశాలనుకూడా తెరిపించని విద్యాశాఖాధికారులు

నవతెలంగాణ-పెద్దవూర

మండల వ్యాప్తంగా మొత్తం 68 పాఠశాలలు ఉండగా అందులో ఉన్నత పాఠశాలలు 9, ప్రాథమికొన్నత పాఠశాలలు 4, ప్రాథమిక పాఠశాలలు 55 వున్నాయి. అందులో 2,406మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

గణనీయంగా తగ్గిన విద్యార్థుల సంఖ్య

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో మండలంలో 17 పాఠశాలలు మూతపడ్డాయి. మూతబడిన పాఠశాలలను పరిశీలిస్తే.. లింగంపల్లి, మల్లవానికుంట తండా, ఏనేమీది తండా, చింతపల్లి తండా, గేమ్యానాయక్ తండా, రామన్న గూడెం తండా, సుద్దబాయి తండా, సాగర్‌లో3ప్రాథమిక పాఠశాలు, మర్రిపురి తండా, కోమటి కుంట తండా, రామన్న గూడెంలోని పాఠశాలలు మూడు, నాలుగేళ్ల నుంచే మూతబడ్డాయి. మూత పడిన 17 పాఠశాలల్లో 10 గిరిజన తండాలలో ఉన్నవే. దీంతో ఈ తండాలలో గిరిజనులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపక విద్యను దూరం చేసుకున్నారు. ఈ విద్యాసంవత్సరంలో నాయిన వానికుంట, పాత జయరాం తండా, కొత్త జయరాం తండా, గేమ్యా నాయక్ తండా, జగ్రామ్ తండా, సాగర్‌లో ఒకటి పాఠశాలలకు విద్యార్థులు రాక తాళాలు వేశారు. నాయినవానికుంట తండా,పాఠశాలకూడా ఈ విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులు రావడం లేదు. రోజు టీచరే ఒక్కరే వచ్చి కూర్చొని వెళుతున్నారు. దీంతో ఆ పాఠశాల కూడా మూతబడేటట్లు వుంది. ఇవి గాక ఇంకా 4 పాఠశాలలకు విద్యార్థులు రావడం లేదని తెలుస్తుంది. ఇవి కూడా మరో వారం రోజుల్లో తాళాలు వేసే అవకాశం ఉంది.

తెరిపిస్తా మనేది ఉత్తదేనా..?

ఈ విద్యాసంవత్సరం నాయినవానికుంట, కొత్త జయరాం తండా, పాత జయరాం తండా, గేమ్యా నాయక్ తండా,కోమటి కుంట తండా, సాగర్‌లో ఒకటి, పాఠశాలలకు విద్యార్థులు లేక తాళాలు వేశారు. తెప్పల మడుగులో పాఠశాల భవనం లేక గ్రామపంచాయతీ భవనంలో ఒక గదిలో నడుపుతున్నారు. పాఠశాలలో సరైన వసతులు, తాగునీళ్లు, బోధనా సిబ్బంది కొరతతో మండలంలో గతంలో 13 పాఠశాలలు మూతబడ్డాయి. ఈ విద్యాసంవత్సరం ఇప్పటికే 4 ప్రాథమిక పాఠశాలలు మూతబడ్డాయి. ఒక్క మండలం లోనే 17 ప్రభుత్వ పాఠశాలలు మూత పడితే జిల్లా వ్యాప్తంగా ఎన్ని పాఠశాలకు తాలాలు వేశారో అర్థం అవుతుంది. ఇంకా రాబోయే రోజుల్లో మండలం లో ఎన్ని పాఠశాలలు మూత పడతాయోనని, ఇంకా 4,5 ఏండ్లు పొతే అసలు ఏ గ్రామం లో కూడా జెడ్పిహెచ్ఎస్ ఉన్నత, ప్రాథమికొన్నత పాఠశాలలు మినహా మిగిలిన ప్రభుత్వ పాఠశాల కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు.ప్రభుత్వం ఈసారి మూతబడిన పాఠశాలలను తెరిపిస్తామని విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని,అమ్మ ఆదర్శ కమిటీల పేరుతో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పింది. మౌలిక వసతులు కల్పించినప్పటికీ కూడా మూత వేసిన ఒక్క పాఠశాలను కూడా తెరిపించ లేక పోవడం పై అధికారుల పనితీరు పై మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. విద్యాధికారులు ఇప్పటి కైనా మూత పడిన పాఠశాలలను తెరిపించి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లి దండ్రులు మొగ్గు చూపాలి

-ఎంఈఓ -లావూరి బాలు నాయక్, పెద్దవూర



మండలంలో మొత్తం 17 పాఠశాలలు విద్యార్థులు లేక మూత పడ్డాయి. ఉపాధ్యాయులకు బదిలీలు పూర్తయ్యాయి. కొంతమందిని విద్యార్థులు లేక డిప్యుటేషన్‌పై ఇతర పాఠశాలలకు పంపించారు. మూతబడిన పాఠశాలల్లో 10 గిరిజన తండాల పాఠశాల ఉండడం బాధాకరం. వారికి బడి బాట కార్యక్రమంలో అవగాహన కల్పించాం. అయినా వారిలో మార్పు రాలేదు. ప్రయివేట్, కార్పొరేట్ కన్న దీటుగా ప్రభుత్వపాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలి.

ఆవుల జంగమ్మ సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా నిలబడిన ఆవుల జంగమ్మ సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల జంగమ్మ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఎన్ని సార్లు ఇతర రాజకీయ పార్టీల నుండి ఎన్ని ఒత్తిడులు వచ్చినా సీపీఐ(ఎం)ను వీడని ధైర్యవంతురాలు జంగమ్మ అని అన్నారు. విలువకు కట్టుబడి పని చేసిన మంచి కమ్యూనిస్టు కార్యకర్తగా, ప్రజా ప్రతినిధిగా పేరుతెచ్చుకున్నారని కొనియాడారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి లు మాట్లాడుతూ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి, పార్టీ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని అన్నారు.జంగమ్మ మృతి సీపీఐ(ఎం) తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల పార్టీ నాయకులు కత్తుల లింగస్వామి, మెట్టు నర్సింహా, యం డి జహంగీర్, కొసనపు లింగారెడ్డి,గుంటోజు నర్సింహా చారి, కత్తుల యాదయ్య జోగు లక్ష్మయ్య, నారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు ఆవుల యాదయ్య ఉన్నారు.

జైలు జీవితం తర్వాత ప్రతి ఖైదీ మారాల్సిన అవసరముంది

- కలెక్టర్ నారాయణరెడ్డి
- జిల్లా కారాగారం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జైలు జీవితం తర్వాత ప్రతిఖైదీ మారాల్సిన అవసరముందని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఖైదీలలో నైపుణ్యాలు అభివృద్ధి చేయటం ద్వారా ఉపాధి కల్పించే మార్గాలపై ప్రణాళిక రూపొందించాలని జైలు అధికారులను ఆదేశించారు. బుధవారంజిల్లా కేంద్రంలోని జిల్లా ఖారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖారాగారంలోని అన్ని బ్యారెక్స్, వంటగది, స్టోర్ రూమ్, టాయిలెట్స్, కిచెన్, నర్సరీ, ఖార్ఖానా, మహిళ, పురుష బ్యారక్స్ పరిశీలించారు. ఖైదీలకు పెడుతున్న భోజనాన్ని కూడా పరిశీలించారు.ఖైదీలకు ఇస్తున్న వైద్య సదుపాయాలు అన్నింటిని తనిఖీ చేసి కొంత మంది ఖైదీలతో మాట్లాడారు. క్షణికావేశంలో తప్పుచేసి జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలుఅనంతరం పూర్తిగా మారిపోయి మంచితనంతో బతకాలని చెప్పారు. గంజాయి, ఫోక్సో, దొంగతనం కేసులలో నిందితులుగా జైలుకు వచ్చిన వారితో ఆయన మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు పదార్థాల వల్ల మెదడు పనిచేయకుండా పోతుందని, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం జైలు సూపరింటెండెంట్ గదిలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆయన వెంట జిల్లా జైలు ఇన్‌చార్జి సూపరింటెండెంట్ అనిల్ కుమార్, డిప్యూటీ జైలర్లు ఎం. నరేష్, వై. వెంకట్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

అన్నపూర్ణ క్యాంటీన్ తనిఖీ

జిల్లా కేంద్రంలోని రైతుబజార్ పక్కన ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్‌ను బుధవారం కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పెడుతున్న రూ.5 భోజనాన్ని పరిశీలించారు.అన్నపూర్ణ క్యాంటీన్ పరిసరాలలో పూర్తి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఒక ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నల్గొండకు వివిధ ప్రాంతాల నుండి వివిధ పనులపై వచ్చిన వారితో కలెక్టర్ భోజనం ఎలా ఉందని ప్రశ్నించారు. కేవలం రూ.5కే భోజనం పెట్టడం సంతోషంగా ఉందని, అన్నం, పప్పు, ఒక కూర, చట్నీ ఇస్తున్నారని వారు తెలిపారు.



వ్యవసాయ రంగాన్ని మోసం చేసేలా కేంద్ర బడ్జెట్

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతులను వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మోసం చేసేలా ఉంది అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు .బుధవారం బడ్జెట్లో రైతులకు మోసం చేసిన కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల జెండాతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నగానికి వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోతలు పెట్టారని మండిపడ్డారు . కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం, దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించకపోవడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ, వరికుప్పల ముత్యాలు, యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , సాగర్ల మల్లేష్ , యాట యాదయ్య, జేరిపోతుల ధనంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడా కార్పొరేట్లకు అనుకూల బడ్జెట్

- మాటల్లోనే ఆర్భాటం చేతల్లో శూన్యం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వం జూలై 23న ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని, కేంద్ర ప్రభుత్వం మాటల్లో ఆర్భాటం తప్ప చేతల్లో శూన్యమేనని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. బుధవారం ఆ సంఘం నల్గొండ జిల్లా కమిటీ సమావేశం దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక కార్పొరేట్ వ్యాపార అనుకూల బడ్జెట్ అని విమర్శించారు. ఉపాధి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటూ ఆర్భాటంగా మాటల్లో గొప్పలు చెప్పుతూ ఆచరణలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ని ఒకసారి పరిశీలిస్తే రెవిన్యూ దాదాపు 15 శాతం పెరిగిన ఖర్చు ఆరు శాతం కూడా లేదన్నారు. కనీవిని ఎరగని రీతిలో నిరుద్యోగం, ఆహార ద్రవ్యోల్బణం రేటు పెరగడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే ఈ బడ్జెట్ వల్ల లాభపడింది బడా వ్యాపార వర్గాలేనని విమర్శించారు. దుర్బర మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి కేవలం 2.5 శాతం పెరిగాయని, ఉపాధి హామీ గ్రామీణ అభివృద్ధి శాఖ కేటాయింపులు ఏమాత్రం పెంచలేదన్నారు. కార్మిక సంక్షేమ నిధిలో కోత విధించాలని ఆరోపించారు. ఏ రంగం చూసిన నిధుల కేటాయింపు అరకొరగానే ఉన్నాయని అన్నారు. కార్మిక వర్గ తిరోగమన చర్యలతో కూడిన ఈ బడ్జెట్ ను నిరసిస్తూ ఆందోళన, నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం , జిల్లా సహాయ కార్యదర్శిలు దండెంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, సులోచన, బొంగురాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-కట్టంగూర్



ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పైన గీత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన చేనగాని నాగయ్య వారు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 23న నాగయ్య వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కే క్రమంలో జారిపడ్డారని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.టాడి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అత్యవసర మెడికల్ ఆర్థిక సాయంఅందించాలని కోరారు. రాష్ట్రంలోని అనేకమంది గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సేఫ్టీ మొకులను త్వరగా గీత కార్మికులకు అందించాలని కోరారు. 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు బొల్లు రవీందర్,రామకృష్ణ,యాదయ్యతదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి


నవతెలంగాణ-మునుగోడు

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాల అన్నదే మా లక్ష్యం అని ఫాదర్ అలెగ్జాండర్ ఫసల్ అన్నారు. బుధవారం మండలంలోని కచలాపురంలో గ్రామంలో గత మూడు నెలలుగా శిక్షణ పొందిన మహిళలకు సబ్సిడీ కింద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రతి మహిళ పట్టుదలతో ముందుకు పోతే కుటుంబానికి చేయూతగా ఉండవచ్చని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్జ రామచంద్రం, ట్రైనింగ్ మాస్టర్ పసల బ్రాంచెస్ ఎలిజబెత్, సబిత ,వాణి ,ప్రమీల , వసంత , స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జలకళతో ఎత్తిపోతల పరవళ్లు

- సాగర్ అందాలను చూసేందుకు క్యూ కట్టిన పర్యాటకులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలపాతానికి సందర్శకుల తాకిడి పెరిగింది. కొద్ది రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలతో జలపాతం సరికొత్త శోభను సంతరించుకుంది. ఎత్తైన కొండలు, దట్టమైన అడవులు, పచ్చని చెట్ల మధ్య 70 అడుగుల ఎత్తు నుండి పాల నురగల జాలు వారుతున్న ఈ అందమైన ప్రకృతి దృశ్యాన్ని వీక్షించడానికి పర్యటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. 70 అడుగుల ఎత్తు నుంచి వరద నీరు జాలువారడం పర్యాటకులకు,చూపరులను కనువిందు చేస్తోంది.నాగార్జునసాగర్ నుండి మాచర్ల మార్గంలో 11 కిలోమీటర్ల దూరంలో గుంటూరు జిల్లా తాళ్లపల్లి వద్ద 70 అడుగుల ఎత్తున్న ఈ జలపాతం కృష్ణా నది ఉపనది అయిన చంద్రవంక నదిపై ఉంది.చంద్రవంక నది నల్లమల శ్రేణుల తూర్పు కొండలలో ముటుకూరు వద్ద పుట్టి, తుమ్మకోట అభయారణ్యంలో తాళ్లపల్లి వద్ద 70 అడుగుల ఎత్తునుండి పడి ఉత్తర దిశగా ప్రయాణించి, తుమ్మకోటకు వాయవ్యాన కృష్ణా నదిలో కలుస్తుంది.ఇక్కడ మొసళ్ళ పెంపక కేంద్రం ఉంది.యతి అను పేరుగల ఒక మహర్షి తపస్సు చేసిన స్థలం కనుక, ఈ ప్రదేశం యతింతపో తలం (ఎత్తిపోతల)గా ప్రసిద్ధిగాంచింది. ఈ ప్రదేశం సినిమాల ద్వారా అందరికీ సుపరిచితం. ఎప్పుడూ ఏదో ఒక సినిమా షూటింగుతో, వీటిని చూసేందుకు వచ్చే యాత్రికులతో ఈ ప్రాంతం కళకళలాడుతూ ఉంటుంది.

ప్రసిద్ధిగాంచిన ఆలయాలు

ఈ లోయలో వెలిసిన దత్తాత్రేయస్వామి సుగాలీయుల ఇలవేలుపు. ప్రతి ఏటా తొలి ఏకాదశినాడు జరిగే తిరునాళ్లకు సమీప జిల్లాల్లోని సుగాలీయులు అధికసంఖ్యలో హాజరవుతారు. మధుమతీదేవి, రంగనాధస్వామి, చౌడేశ్వరీదేవి ఆలయాలు కూడా ఇక్కడున్నాయి. ఈ దేవాలయాలు ఎత్తిపోతల జలపాతానికి దిగువభాగంలో ఉన్న అతిపురాతన దేవాలయాలు. వీటిని గురించి బయటి ప్రపంచానికి తెలిసినది అంతంతమాత్రమే. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ ఆలయాలకు అత్యంత ప్రత్యేకత ఉంది. దేవాలయం మొత్తం, కొండను తొలిచి లోపల విగ్రహాన్ని ఏర్పాటుచేసారు, దత్త జయంతి మొదలగు పర్వదినాలలో,తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రంలోని నలుమూలలనుండి భక్తులు ఇక్కడకు తరలివస్తుంటారు. మాచర్ల మండలంలో ఉన్న ఈ దేవాలయాలకు సరిహద్దులో ఉన్న నల్లగొండ, గుంటూరు, ప్రకాశం, మహబూబ్ నగర్, కర్నూలు జిల్లాల నుండి ఎక్కువమంది భక్తులు వస్తుంటారు. ఏడాది పొడవునా భక్తులు ఇక్కడకు వస్తుంటారు. ప్రతి శని, ఆదివారాలలో ప్రత్యేకపూజలు నిర్వహించుచుంటారు.



మరోసారి రైతులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-వేములపల్లి

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులను మరోసారి మోసం చేసిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉందన్నారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని, రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ మోసపూరిత వైఖరినీ నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలన్నారు. ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రొండి శ్రీనివాస్, చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, వడ్డగాని సైదులు, పుట్టల సైదులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- సీఐ రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



డ్రగ్స్ రహిత జిల్లాగా నల్లగొండను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మాదకద్రవ్యాలపై బుధవారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం డ్రగ్స్ నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించే కిట్లు అందుబాటులోకి వచ్చాయని. ఈకార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ శంకర్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, మల్లం మహేష్, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, బాయ్స్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఎన్సిసి లెక్చరర్ జిల్లా నర్సింహ్మా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కమిటీ సభ్యురాలు స్పందన, సంపత్, హర్షవర్ధన్, యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్,నర్మద పాల్గొన్నారు.

హిజ్రాలు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



హిజ్రాలు రోడ్లపైన గాని, ఫంక్షన్ హాల్‌లో గాని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రామ్మూర్తి అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గత కొన్ని రోజులుగా హిజ్రాలు రోడ్లపైన, ఫంక్షన్ హాల్లో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నట్లు తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారని తెలిపారు. ఎవరైనా హిజ్రాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేసినా వేధించినా తమ దృష్టికి తీసుకురావాలని అలాంటి వారి పైన చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వంద పడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గ కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబు అన్నారు. బుధవారం ఆగిపోయిన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించి నిధులు కేటాయించి వెంటనే పని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇద్దరు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేసిన భవన నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడం అన్యాయమని పాత ఆస్పత్రిని కూల్చి వందపడకల ఆస్పత్రికి నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కే.జగదీశ్వర్ రెడ్డి, ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ ఎన్. సందీప్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణం లోని స్పందన డిగ్రీ కళాశాల అలాగె ఎస్.వి. డిగ్రీ కళాశాలల యందు అర్హత గల విద్యార్థులకు అగ్నివీర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 28 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తూ చేసుకునే విధానం వారికి వివరించడం జరిగిందని తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని యువతీయువకులు ధరఖాస్తూ చేసుకునేందుకు ఇతర వివరాలకు https://agnipathvayu.cdac.in వెబ్ సైట్ ను సంప్రదించాలని అన్నారు. అలాగే ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి తేది: 18-10-2024 నుండి ఆన్ లైన్ లో ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు వయసు 17 ఏండ్ల 6 నెలల నుండి 21 ఏండ్ల (03-07-2004 నుండి 03-01-2008 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు.

ఏడాదికే పెచ్చులూడుతున్న కలెక్టర్ భవనం



- భవనం కట్టి ఏడాది కాకముందే ఊడిపడిన సీలింగ్ పీఓపీ
- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పైనపటారంలోన లొటారం అన్నట్లు కలెక్టరేట్ భవనం పరిస్థితి. పైపై రంగు లతో భవనానికి మెరుగులు దిద్దినప్పటికీ లోలోపల లోపాలు అనేకం ఉన్నాయి. ప్రారంభమై సంవత్సరం కాకముందే రూఫ్ సీలింగ్ ఊడి పడిన దృశ్యం ఈనెల 23నచోటుచేసుకుంది. తృటిలో తప్పిన పెను ప్రమాదం కలెక్టరేట్ రెండో అంతస్తు లోని మూత్రశాలకు పోయే దారిలో పైన ఉన్న సీలింగ్ పీఓపీ ఊడి పడింది. ఆ సమయంలో అటువైపు ఎవరు పోనందున ఎలాంటి ప్రమాదం జరగలేదు.కలెక్టరేట్ నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేపడుతున్నాడని తెలిసినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పాటు సంబంధిత అధికారులు కూడా ముడుపులకు ఆశపడి నాసిరకం పనులు చేసిన పట్టించుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఏ సమయంలో ఎక్కడి నుంచి గోడలు రూఫ్ సీలింగ్ లు ఊడి మీద పడతాయో అన్న భయాందోళనలో కలెక్టరేట్లో పని చేస్తున్న అధికారులు, ప్రజలు, సిబ్బంది ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ పనిచేస్తున్నారు.ఈ సంఘటన పైన కలెక్టర్ దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు సిబ్బంది కోరుతున్నారు.

గోడల పై నీటి తేమలు (నిమ్ము)..

అధికారులు, కాంట్రాక్టర్ల ఉదాసీనతతో భవన నిర్మాణంలో నాణ్యతా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతి ఆఫీస్ లో ఉన్న గది బయట నీటి తేమలు దర్శనమిస్తున్నాయి.అలాగే బయటి భాగంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది.

సకల హంగులతో కలెక్టరేట్ నిర్మాణం

సూర్యాపేట పట్టణ పరిధిలోని కుడకుడలో 21 ఎక రాల విస్తీర్ణంలో పరిపాలనా భవనంతో పాటు అధికారుల కోసం నివాస సముదాయం నిర్మించారు. కలెక్టరేట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.65 కోట్లు ఖర్చు చేసింది.రెండతస్తుల భవనం లో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చాంబర్లతో పాటు మొత్తం ఒకే చోట 35 శాఖలు ఉండేలా గదులు నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్లో కలెక్టర్ చాంబర్ తో పాటు ఇద్దరు అదనపు కలెక్టర్ల చాంబర్లు ఏర్పాటు చేశారు.అదేవిధంగా ఒక మీటింగ్ హాల్, రెండు వీడియో కాన్ఫరెన్స్ హాళ్లను సిద్ధం చేశారు. వీటి తోపాటు గ్రౌండ్ ఫ్లోర్లో ఆయా శాఖలకు గదులను కేటాయించారు.మొదటి అంతస్తులో జిల్లా మంత్రి చాంబర్, మినీ మీటింగ్ హాల్, మరికొన్ని శాఖలకు గదులు ఏర్పాటు చేశారు రెండో ఫ్లోర్లో శాఖల వారీగా గదులను కేటాయించారు.అంతేకాకుండా రాష్ట్రంలోనే తొలిసారిగా సౌర విద్యుత్తో కార్యాల యాలు నడిచేలా ఏర్పాటు చేశారు.కలెక్టరేట్ లో గ్రీనరీకి పది ఎకరాలకు పైగా కేటాయించారు.

35 శాఖలే ఉండేలా డిజైన్..

కలెక్టరేట్లో దాదాపు 35 శాఖలు ఉండే విధంగా భవనం డిజైన్ చేశారు. కాగా అన్ని శాఖల ఒకే దగ్గర ఉండాలన ఉద్దేశంతో 46 శాఖలు ఇక్కడ నుంచి పాలన సాగించేలా ఏర్పాట్లు చేశారు. ఒకే గదిలో రెండు,మూడు శాఖలు విధులు నిర్వహించేలా కేటాయించారు.అంతే కాకుండా కొన్ని గదుల్లో మూడు నుంచి ఏడు శాఖల అధికారులకు చాంబర్లు ఏర్పాటు చేశారు. ఆయా శాఖల సిబ్బందికి వేరే గదులనుకేటాయించారు.దీంతో అధికారులకు, సిబ్బందికిమధ్య దూరం పెరిగి పనులు ఆలస్యంగా కొనసాగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.అంతే కాకుండాకొన్ని



శాఖలకు కేటాయించిన గదుల్లో ఆయా శాఖల సామగ్రి పట్టకపోవడంతో కలెక్టరేట్ ఆవరణలోనే వేశారు.తమకు వెసులుబాటుగా గదులు లేవని కొన్ని శాఖల అధికారులు అంటున్నారు.

ఇరుకుగా జిల్లా అధికారుల 7 చాంబర్లు ఇక్కడే...

మొదటి అంతస్తు లోని రూమ్ నంబర్ 27.ఈ ఒక్క గదిలోనే పార్టీషన్ చేసి ఔషధ తనిఖీ,ఉద్యానవన, ఎస్సీ, మైనార్టీ, గిరిజన, బీసీ అభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీతో కలిపి మొత్తం ఏడు శాఖల జిల్లా అధికారులకు చాంబర్లు ఏర్పాటు చేశారు.ఈ ఏడు శాఖలకు సంబంధించిన సిబ్బందికి మాత్రం ఇతర గదులను కేటాయించారు.అలాగే 8వ నంబర్ గదిని మూడు శాఖల అధికారులకు ఏర్పాటు చేశారు.ఆయా శాఖల సిబ్బందికి కేటాయించారు. ఇదికూడా ఒక్క శాఖకే సరిపోని విధంగా ఉంది.అయితే ఒక్కో గదిలో మూడు నుంచి ఐదారు వరకు శాఖల అధికారులకు చాంబర్లు కేటాయించడంతో గదులు ఇరుకుగా మారాయి. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బందికి వేరువేరు చోట్ల గదులు కేటాయించడంతో ఇబ్బందులు తప్పడం లేదు.అధికారులు బయటకు చెప్పలేకున్నా లోలోపల మదనపడుతున్నారు. కలెక్టరేట్లో ప్రతీ ఫ్లోరుకు టాయిలెట్స్ ఏర్పాటు చేసినప్పటికీ సరిపడా నీటి సౌకర్యం కల్పించ కపోవడంతో ఉద్యోగులు నానాఇబ్బందులకు గురవుతున్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కేక్ కటింగ్

నవతెలంగాణ-సూర్యాపేట

శాసనసభ్యులు, మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ చేసి అనంతరం జనరల్ హాస్పిటల్‌లో పేషెంట్లకు బ్రెడ్ పండ్లను పంచిన తర్వాత నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, బీఆర్ఎస్ కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్, మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మెన్



నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూరబాల సైదులు, వార్డు కౌన్సిలర్లు నిమ్మల స్రవంతి శ్రీనివాస్, మడిపల్లి విక్రం, కో ఆప్షన్ వెంపటి సురేష్, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో తిరిగితేనే సమస్యలు తెలుస్తాయి

- చైర్మెన్ వార్డులో తిరగడం సంతోషకరం
- ఎమ్మెల్యే కూడా ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకోవాలి
- మాజీమంత్రి దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా ప్రతినిధులు ప్రజల్లో తిరిగితేనే ప్రజా సమస్యలు తెలుస్తాయని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా బుధవారం స్థానిక 48 వార్డులో వీధి వీధి తిరుగుతూ ప్రజాసమస్యలు తెలుసుకొని మాట్లాడారు. నిన్నటి వరకు ఇంటికే పరిమితమైన మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణమ్మ తాము మార్నింగ్ వాక్ నిర్వహిస్తుండడం చూసి తాను వార్డుల్లో పర్యటించడం సంతోషకరమన్నారు. అలాగే సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి కూడా హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రజల్లో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. మార్కెట్ వ్యాపారులు ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, నాయకులు కొప్పుల వేనారెడ్డి,పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న,చెంచాల శ్రీనివాస్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

వీధిలో వరి నాట్లు వేస్తూ నిరసన

నవతెలంగాణ-తిరుమలగిరి



గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని తొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఐదవ వార్డు పూర్తిగా బురద మయంగా మారడంతో వార్డు ప్రజలు వీధులలో వరి నాట్లు వేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మా వీధి మొత్తం అస్తవ్యస్తంగా తయారైందని కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు రవి, ప్రవీణ్, సురేష్, సోమయ్య, జయమ్మ, వెంకటయ్య, గిరి, శారద,వెంకటేష్, సందీప్, సంజయ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో త్రివేణి డిగ్రీ కళాశాల హవా

నవతెలంగాణ-కోదాడరూరల్

మహాత్మాగాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచిఫలితాలు సాధించారు. కళాశాలకు చెందిన ఆర్.భాగ్యలక్ష్మి రెండవ సెమిస్టర్ లో 10/10 జీపీఏ గ్రేడ్, నాలుగో సెమిస్టర్‌లో ఎండి దానిష్ ఉజ్మా 9.88, ఆరో సెమిస్టర్‌లో దొంగరి సృష్తిత 9.52, కొండా ప్రసన్న 9.48 జీపీఏగ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా త్రివేణి డిగ్రీ విద్యాసంస్థల చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా సెంటర్‌లో నల్ల కండువాలు కప్పుకొని బుధవారం నిరసన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు ఎల్లావుల రాములు ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ, రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు నాయకులు రమేష్ రైతు సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మామిడి నరసయ్య జక్కుల రమేష్ బత్తిని మల్లయ్య మోహన్‌రావు, రాము, అంజయ్య పాల్గొన్నారు.

కంకర ఫ్యాక్టరీ నిబంధనలను అనుకూలంగా ఉంది : ఆర్డీఓ



నవతెలంగాణ-మోతే

కంకర ఫ్యాక్టరీ నిబంధనలకు అనుకూలంగా ఉందని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాఘవపురం గ్రామ శివారులో ఉన్న ఫ్యాక్టరీని ఆయన పరిశీలించారు ఒక పత్రికలో వచ్చిన వార్త అవాస్తంగా ఉందన్నారు.ఆ ఫ్యాక్టరీ చాలా రోజులకు నుండి నడుస్తుందన్నారు .ఫ్యాక్టరీ గురించి ఎక్కువమంది రైతుల తీర్పు ఏకపక్షంగా ఉంటే ఒకే ఒక రైతు తీర్పు వ్యతిరేకంగా ఉందన్నారు. ఆర్డీవో ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలను గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ డైరెక్టర్ కిరణ్ రైతు డబ్బులకు ఆశపడి మాటిమాటికి సిబ్బందిపై దౌర్జన్యం చేస్తూఆటంకం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విచారణలో తహసీల్దార్ సంఘమిత్ర ఆ రైలు నిర్మల దేవి మన్సూరాలి గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో ప్రధానోధ్యాయులుగా పని చేసి ప్రమోషన్ తీసుకొని బదిలీపై వెళ్ళిన కీత వీరేంద్ర, ఉపాధ్యాయులు వీర భార్గవ్, నిర్మలను మండల విద్యాధికారి రవి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిబద్ధతో కష్టపడి పనిచేసి పిల్లల, తల్లిదండ్రుల అభిమనం చూరగొనాలని పిల్లల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళి ఎక్కడ పనిచేసిన వృత్తి నిబద్ధతతో పనిచేస్తే మంచి ఫలితాలు వచ్చి పాఠశాలలు బలపడతాయని అన్నారు. పిల్లలను ఆప్యాయంగా పలుకరిస్తు వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునిత, ఉపాధ్యాయులు వనజ, రాంబాబు, పావని, తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

రైతులకు తొలివిడతగా లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేసి రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదుకున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆగస్టు నెలాఖరులోగా రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందనిన్నారు. అర్హులైన రైతులకి ఎవరికైనా లక్ష రూపాయల వరకు రుణమాఫీ కాకపోతే వ్యవసాయ విస్తరణ అధికారిని వెళ్లి కలవాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యలో వారధిగా ఉన్నటువంటి



జర్నలిస్టులని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని గుర్తింపు పొందిన జర్నలిస్టుకు ప్రతి ఒక్కరికి ఇంటితోపాటు వారి పిల్లలకు ప్రైవేట్ స్కూలు కాలేజీలలో ఉచిత విద్యా సౌకర్యం కల్పించి వారికి ప్రభుత్వ సహకారం అన్నివేళలా ఉండాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంనరేందర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, ముల్వా విజయ్ బాబులకు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి నీరు, చెత్త నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టేందుకు గాను బుధవారం స్థానిక 8, 9 వార్డులో ఆమె పర్యటించి మాట్లాడారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త, నీరు నిలిస్తే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



మున్సిపల్ అధికారులు శివారు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అక్కడికక్కడే పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ సిహెచ్ శివప్రసాద్, జవాన్ ఎర్ర వీరయ్య, యూత్ అధ్యక్షులు మచ్చ రాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు దుర్గయ్య, వార్డు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల



నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు అందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆశా కుమారి అన్నారు. మండలంలోని తిరుమలగిరి రైతువేదిక వద్ద రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా పాస్ పుస్తకం వచ్చిన రైతులు అందరూ రైతు బీమా కి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకునే వారు రైతు బీమా దరఖాస్తుతో పాటు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు జతపరచి రైతు వేదికల్లో అందజేయాలని పేర్కొన్నారు. ఈ నెల 30 వ తేదీ వరకు రైతు బీమా దరఖాస్తులకు సమయం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పవన్, రైతులు మొలుగురి వెంకన్న, పందిరి వీరారెడ్డి, సత్తూరి సోమేష్, ఎల్లమ్మ, తదితరులు ఉన్నారు.

వివాద స్థలాన్ని పరిశీలించిన లోకయుక్త అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని ఉత్తమ పద్మావతిరెడ్డి నగర్‌లోని వివాదంలో ఉన్న స్థలాన్ని లోకాయుక్త అధికారులు బుధవారం పరిశీలించారు. పట్టణానికి చెందిన వేమూరి శ్రీనివాసరావు 2022 సంవత్సరంలో లోకాయుక్తలో ఫిర్యాదు చేశానని తెలిపారు. దీంతో వివాదంలో ఉన్న పట్టణంలోని ఉత్తమ పద్మవతి నగర్‌లో గల 925 ,926 సర్వే నెంబర్లు గల స్థలాన్ని లోకాయుక్త స్పెషల్ అధికారి డైరెక్టర్ వెంకట్రావు, విద్యాసాగర్ ,ఇన్స్పెక్టర్లు పరిశీలి ంచారు. అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. సర్వేయర్ ద్వారా వివాదంలో ఉన్న స్థలం హద్దులను పరిశీలించారు. వివాదంలో వున్న స్థల పత్రాలను వారు పరిశీలించారు. విషయాన్ని ఏ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు.వారి వెంట ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో సాయి గౌడ్, ఎస్ఎస్పి డిఈ సువర్ణరేఖ, రెవెన్యూ, ఎస్ఎస్పి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ, రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ, రైతు బీమా ,పంట నమోదు కార్యక్రమాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రామన్న గూడెం తిమ్మాపురం క్లస్టర్ రైతు వేదికను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. రుణం మాఫీ కాని రైతులు నిరాశ చెంద వద్దన్నారు. వారి ఆధార్ కార్డు ద్వారా రుణమాఫీ స్టేటస్ తెలుసుకొనేందుకు మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డిని రైతు వేదికలందు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ శోభారాణిలను సందర్శించి



వివరాలను అడిగి తెలుసుకోవచ్చు అన్నారు . రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగా భూమి పట్టా చేయించుకున్న అర్హత గల రైతులు ఆధార్ కార్డ్ ,పట్టా పాస్ బుక్ ,నామిని బ్యాంక్ ఎకౌంట్‌ను దరఖాస్తు ఫారంతో జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారికి అందజే యాలన్నారు. అనంతరం ఆయన రామన్న గూడెం వద్ద పంట చేలు పరిశీలించారు . ఈ ఖరీఫ్ నందు సుమారుగా 12 వేల ఎకరాల్లో వరి పంట, మరియు పత్తి పంట 16 వందల ఎకరాలు సాగులో ఉన్నట్టు తెలిపారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

- ఆయిల్‌ఫామ్ కంపెనీ మేనేజర్ హరీష్

నవతెలంగాణ-చింతలపాలెం

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం వస్తుందని ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ హరీష్ బుధవారం తెలిపారు. నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్ అన్నారు. చింతలపాలెం మండలం వజీనేపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ మేఘ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఐతరాజు ప్రమీల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారని, ఈ ప్రాంతంలోని రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితిలను



సద్వినియోగం చేసుకొని, ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి, అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువని, కోతుల బెడదలేదని, ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రియాజ్, పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ సాయి కుమార్, క్షేత సహాయకులు సైదిరెడ్డి, రైతులు సాముల గురువారెడ్డి, అన్నెపురెడ్డి చిన్నపురెడ్డి, రంగారెడ్డి, పి హుస్సేన్, బాలు, రైతులు తదితరులు ఉన్నారు.

గురుకుల జూనియర్ కళాశాలకు లెక్చరర్స్ ఆర్ట్స్ గ్రూపు, సైన్స్ అధ్యాపకుల నియామకం

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన గురుకుల జూనియర్ లెక్చరర్స్ నియా మకంలో భాగంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలకు ఆర్ట్స్‌కు సంబంధించిన జూనియర్ లెక్చరర్‌లను నియ మించకుండా సైన్స్‌కు సంబంధించిన లెక్చరర్లను కేటా యించారు. ఈ కళాశాలలో ఉన్నది హెచ్ ఈ సి,సి ఈ సి,ఒకేషనల్ ఈ గ్రూపులకు సంబంధించిన వారిని కాకుండా జువాలజీ కెమిస్ట్రీ లెక్చరర్లను నియమించడం జరిగింది. ఈ కళాశాలలో గత కొన్ని సంవత్సరాల నుండి పూర్తిగా ఇంటర్మీడియట్ కు సంబంధించి హెచ్ఈసి,సి ఈ సి, ఒకేషనల్ కోర్సులు నడుస్తున్నాయి కానీ, ఎంపీసీ, బైపీసీ కోర్సులు ఇక్కడ నడవడం లేదు. కానీ గురుకుల సొసైటీ మాత్రం ఆర్ట్స్ కు సంబంధించిన జూనియర్ లెక్చరర్ లను నియమించకుండా ఎంపీసీ బైపీసీ కోర్సులు లేని జూనియర్ లెక్చరర్ అయిన కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్లను నియమించారు. దీంతో ఇట్టి విషయాన్ని ప్రిన్సిపాల్ సొసైటీ దృష్టికి తీసు కువెళ్లినట్టు సమాచారం. ఇప్పటికే పాఠశాల కళాశాలలో 600 పైగా విద్యార్థులు విద్యన భ్యసిస్తున్నారు.



వారికి కావలసిన బోధనా సిబ్బందినీ నియమిం చకపోవడంతో అతిథి అధ్యాపకులపై ఆధార పడవలసి వస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. మొత్తం 16 మంది అతిథి అధ్యాపకులు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గురుకుల సొసైటీ అధికా రులు స్పందించి ఆర్ట్స్ కు సంబంధించిన జూనియర్ లెక్చరులతోపాటు పాఠశాల స్థాయిలో టిజిటి పిజిటి ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రిన్సిపాల్ సంధ్యారాణి వివరణ.

తాను ఈ మధ్యనే బదిలీలో భాగంగా వచ్చాపేజ కళాశాలలో సైన్స్ గ్రూపులు నడవడం లేదు. కేవలం ఆర్ట్స్ కు సంబంధించిన హెచ్‌ఈసి,సిఈసి,ఒకేషనల్ గ్రూపులు మాత్రమే నడుస్తున్నాయి. కళాశాలకు కేటాయించిన సైన్స్‌కు సంబంధించిన జూనియర్ లెక్చరర్‌లను పాఠశాల స్థాయిలో వినియోగించుకుంటున్నాం. పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

జీవిత భీమా...భవిష్యత్తుకు ధీమా

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆర్థిక వ్యవస్థలో భీమా ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ఆర్థిక వ్యవస్థలో సామాజిక భద్రతను సాధించేందుకు ఉపయోగించే సాధనం భీమా అని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గ్రూప్ ఏజీఎం సురేష్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా పెన్పహాడ్ మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన ఐతగాని సైదులు అకాల మరణం సందర్భంగా అతని భార్య ఐతగాని మాధవికి 7,82,643 రూపాయల చెక్కును అందజేసి మాట్లాడారు. కుటుంబంలో ఆదాయాన్ని అర్జించే కుటుంబ యజమాని అకాల మరణం జరిగితే నష్టభయం నుంచి భద్రత కల్పించడానికి ఉద్దేశించినదే జీవిత బీమా సంస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం చిరంజీవి,మేనేజర్ భరత్‌కుమార్ డివోలు తోట్ల సుధాకర్ మంజుల, వీరాం జనేయులు, రాజు యాదవ్, నాగేశ్వరరావు, ఎస్ఓలు మధు, రాజు, శ్రీనివాస చారి, లింగమూర్తి, నరేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదును బుధవారం ఆ సంఘం సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్ మాట్లాడుతూ పెండింగులో ఉన్న నాలుగు కరువు భత్యలను వెంటనే విడుదల చేయాలని, 30 శాతం ఫిట్‌మెంట్ పీఆర్‌సీని అమలు చేయలని కోరారు.అన్ని పాఠశాలలో స్కావెంజర్లు స్వీపర్లను వెంటనే నియమించాలని,మధ్యాహ్న భోజనంలో గుడ్లను ప్రభుత్వమే సప్లై చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జహూర్



ఆలం, లక్ష్మీకాంత్, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎ.రాజశేఖర్‌రెడ్డి, వి.రామకృష్ణ,చిక్కుళ్ళ గోవిందు, బొల్లం వెంకటేశ్వర్లు, పూర్ణచందర్‌రావు, సుందర్‌రావు, చంద్రశేఖర్, రణబోతు ప్రభాకర్‌రెడ్డి, రేపాకుల రామకృష్ణ, డి.శ్రీనివాస్‌రెడ్డి, వీరస్వామి,జెట్టి కమల, ఇందిరాల జ్యోతి,బి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

స్మితా సబర్వాల్‌పై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు

నవతెలంగాణ-రాజపేట

అనుచితమైన వ్యాఖ్యలు చేసి వికలాంగులను అవమానించిన బాధ్యతాయుతమైన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌పై చట్టపరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాజపేట మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ, ఆధ్వర్యంలో ఎస్సై నాగుళ్ల ఉపేందర్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, వికలాంగుల హక్కుల సంఘం నాయకుడు దార రాజు, ప్రజా సంఘాల నాయకులు జెల్ల మహదేవ్, దాసరి జగన్నాథం పాల్గొన్నారు.



రాజపేటను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. రైతు వేదిక లో కొనసాగుతున్న రైతు బీమా గురించి దరఖాస్తుల విషయంపై వ్యవసాయ అధికారిణి మాధవి, ఇతర వ్యవసాయ విస్తరణ అధికారులతో మాట్లాడారు.నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో బీమా చేసుకుని మార్పులు చేర్పుల కోసం ఈనెల 30వ, తేదీ వరకు బీమా దరఖాస్తు చేసుకొనే వారు ఆగస్టు 5వ, తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పీఏసీఎస్ బ్యాంకులో రైతు రుణమాఫీ విషయంపై సీఈవో సిల్వర్ చంద్రశేఖర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. రెన్యువల్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈఓ అంజయ్య, ప్రణీత భవ్యత, వినీత తదితరులు ఉన్నారు.





విద్యార్థినులు అన్నిరంగాల్లోనూ ముందుండాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అమ్మాయిలు చదువుతోపాటు ఆటలు పాటలు అన్ని రంగాలలో ఉన్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అన్నారు.బుధవారం ఆమె మండలంలోని జలాల్‌పురం కస్తూర్బాగాంధీ పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలని, పౌష్టికాహారం తీసుకొని రక్తహీనతను తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష, బృందం భార్గవి, నిఖిత, మనీషా, ప్రత్యేకాధికారి ఇందిర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సాగుభూముల్లో పోలీస్ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయొద్దు

- రద్దు చేసినట్టు ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

అసైన్మెంట్ రైతుల సాగు భూముల్లో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయొద్దని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ,వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి.వెంకట్ అన్నారు.ప్రభుత్వం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న పోలీస్ శిక్షణా శిబిరం సర్వేనెంబర్ 255 భూములను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం యువజన సంఘాలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన బాధిత రైతులతో మాట్లాడారు.బాధిత రైతుల పక్షాన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఐక్యఉద్యమాల ద్వారానే పోలీసు శిక్షణ శిబిరాన్ని వెనక్కి పంపించాలని ధైర్యం చెప్పారు.తహసీల్దార్ తప్పుడు రిపోర్టు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వం ఈ ప్రాంతానికి సాగునీటి వసతే కల్పించలేదు. వర్షాలు కురవలేదు రైతులు సాగేట్ల చేస్తారని ప్రశ్నించారు.సాగు చేయనంత మాత్రాన పేదల భూములు గుంజుకుంటారా అన్నారు హైదరాబాదులో ఇల్లు కట్టని ప్లాట్లు ఉంటే గుంజుకుంటున్నారా అని ప్రశ్నించారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వం హద్దు అదుపు లేకుండా లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను గుంజుకుందన్నారు.టీఆర్ఎస్ భూ విషయంలో జరిగిన విషయాన్ని నివారిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట మీద ఉండాలన్నారు.2013 భూ సేకరణ చట్టంలో దళితులు బీసీలు పేదల భూములు తీసుకోవద్దని స్పష్టంగా ఉందన్నారు.



అన్యాక్రాంతమైన రాచకొండ భూముల్లోకి మార్చాలి జూలకంటి రంగారెడ్డి

రాచకొండ గుట్టల్లో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమై పోతుందని అక్కడికి పోలీసు బెటాలియన్ మార్చితే తప్పేముందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న భూముల్లో పోలీసు బెటాలియన్ ఏర్పాటు చేస్తే సీపీఐ (ఎం) చూస్తూ ఊరుకోదన్నారు.బాధిత రైతుల పక్షాన చివరి వరకు ఉండి పోరాడుతామన్నారు.రైతులు అధైర్య పడకుండా ఐక్యంగా ఉండి ఉద్యమించాలన్నారు.వీరి వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్,మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, నాయకులు జి శ్రీనివాసచారి,తుమ్మల నర్సిరెడ్డి,శ్రీనివాసరెడ్డి, చింతకాయల నరసింహ,చాడ నరసింహ, బొమ్మగోని శంకరయ్య,రాచకొండ కృష్ణ, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కోట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు కిరణ్,వలిగొండ యాదయ్య, బాధిత రైతులు మెగావత్ నరసింహ,బానోత్ కిషన్,చిలువేరు అంజయ్య,సిలివేరు నరసింహ,బొడ్డుపల్లి మల్లయ్య,చిలుకూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



బియ్యం పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పట్టణపరిధిలోని 7వార్డులో ఇటీవల మరణించిన కొన్నె రాములమ్మ దశ దినకర్మ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ 50కేజీల బియ్యాన్ని వారి కుటుంబసభ్యులకు,వారి కుమారులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడూతూ 9ఏండ్లుగా దశదినకర్మలకు ఇలాంటి కార్యక్రమాలను చేస్తున్నామన్నారు.చిన్నగా చేసే సహాయం చాలా సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర బాలరాజ్ గౌడ్,,గౌడసంఘం అధ్యక్షులు గందమల్ల ఉపేందర్‌గౌడ్,గుండ్లపల్లి లింగంగౌడ్,ఎరుకల హరేందర్‌గౌడ్,సుధాగాని వెంకటేష్,గ్రామపెద్ద మ్యతరి ఆలేటి యాదగిరి,సుర్పంగా ఐలయ్య,ఆలేటి కృష్ణ,కొన్నె స్వామి,కొన్నె రమేష్,కొన్నె రాజు,గంధమల్ల మహేష్‌గౌడ్,, ఆరే కనకరాజుగౌడ్,ఆరే శ్రీకాంత్‌గౌడ్,, కుల పెద్దలు కొన్నె ముత్యాలు,, కొన్నె లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.



దర్జాగా మట్టి అక్రమ రవాణా

- ఫిర్యాదు చేస్తేనే అధికారుల స్పందన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పట్టణపరిధిలోని చాకలిగిద్దేచెరువు నుండి యథేచ్ఛగా అక్రమంగా మట్టి తరలింపు నిత్యం జరుగుతుంది. అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తుండడంతో అక్రమార్కులకు అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. బుధవారం మట్టి అక్రమ తరలింపు విషయం అక్కడి ప్రజలు మీడియాకు సమాచారం ఇవ్వగా వాస్తవాలు తెలుసుకోవడానికి అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులు ఫోన్ చేస్తేనే అధికార యంత్రాంగం కదలింది. అప్పటికప్పుడు ఆర్ఐ మట్టిని తరలిస్తున్న ప్రాంతనాకి వెళ్లి అక్కడ ఉన్న ట్రాక్టర్లను,జేసీబీని పోలీసులకు అప్పగించినట్టు ప్రకటించారు.సాయంత్రం వరకు కూడా సంబంధిత వాహనాలలో కొన్నింటినే అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

'కేర్చిపల్లి నైట్‌హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి'

నవతెలంగాణ-వలిగొండ

కేర్చిపల్లి గ్రామానికి గతంలో వచ్చే నైట్‌హాల్ట్ బస్సును వెంటనే పునరుద్ధరించాలని వెలువర్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి స్వతంత్రహోదా కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు కందాడి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా కేర్చిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ వద్ద ధర్నా నిర్వహించారు అందుబాటులో ఉన్న కారోబార్‌కు వినతిపత్రం అందజేశారు.వెలువర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేర్చపల్లి వెలువర్తి గ్రామాల మధ్యన ఉన్న బీటీ రోడ్డు ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా వచ్చిన కంప చెట్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు.కేర్చిపల్లి నుండి కదిరేణిగూడెం వెళ్లే రోడ్డు గుంతలమయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఫార్మేషన్ రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు. వెల్వర్తిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్కడ విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్లకు స్వతంత్ర హోదా కల్పించకపోవడం వల్ల ప్రజలకు సంతకాలు మిగతా అవసరాలు వచ్చినప్పుడు వేములకొండకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ పోస్టును నైట్ వాచ్‌మెన్, స్వీపర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కల్యారి ముత్యాలు, సీనియర్ నాయకులు దొడ్డి భిక్షపతి, నాయకులు కందగట్ల సాయిరెడ్డి, కందడి శ్రీనివాస్‌రెడ్డి,బుచ్చిరెడ్డి ,నర్సింహ, చంద్రయ్య పాల్గొన్నారు.





విద్యార్థులకు టై,బెల్ట్‌లు,షూలు పంపిణీ

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోగల అంగడిబజార్‌లోని ప్రాథమిక పాఠశాల, పద్మశాలి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం కీ.శే.రాపోలు శేషాద్రిజ్ఞాపకార్థంగా వారి కుమారులు రాపోలు వెంకటేశ్వర్లు,150 మంది పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, షూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్, లక్ష్మీనర్సింహారెడ్డి, మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు అలాంటి వారికి దాతలు టైం బెల్ట్ షూ పంపిణీ చేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో శేషాద్రి, సతీమణి రాపోలు సుగుణమ్మ, రాపోలు స్వాతి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, పాఠశాల చైర్మెన్ జమీలా, రిటైర్డ్ ఉపాధ్యాయులు అవిశెట్టి అవిలిమల్లు,ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బి.హనుమంతు, కె.అరుణాదేవి, బి.లలిత, కె.సౌజన్య, జ్యోతి, అనిత, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటుచేయాలి

- జీఓ 50ని రద్దుచేయాలి
- చౌటుప్పల్ కోర్టు ముందు న్యాయవాదుల ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటుచేయాలని, జీఓ 50ని రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ బుధవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండో రెవెన్యూ డివిజన్ చౌటుప్పల్ అన్నారు.ఏసీపీ కార్యాలయం, మున్సిపల్ కేంద్రం, జాతీయ రహదారి ఉన్న ప్రాంతం కాబట్టి చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటుచేసి కక్షిదారులకు మరింత చేరువలో న్యాయ వ్యవస్థ ఉండే విధంగా చూడాలన్నారు. సబ్ కోర్టును చౌటుప్పల్‌లో ఏర్పాటుచేయడం వల్ల కక్షిదారులకు, న్యాయవాదులకు, అధికారులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. జీఓ 50 రామన్నపేటలో సబ్ కోర్టు ఏర్పాటుచేస్తూ వెలువడిన జీఓను వెంటనే రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. 60శాతం కేసులున్న చౌటుప్పల్ జ్యూరిడిక్షన్ కాదని, 40శాతం కేసులున్న రామన్నపేటకు సబ్ కోర్టు ఏర్పాటుచేయడం వల్ల చౌటుప్పల్ కోర్టుకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. మూడు రోజులపాటు కోర్టును బాయ్‌కాట్ చేస్తున్నామని తెలిపారు. చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటుచేసే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, ట్రెజరర్ మహిపాల్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జక్కర్తి శేఖర్, శ్రీశైలం, మహిళా రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి, సీనియర్ న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, తడక మోహన్, బాల్యం వెంకటచలపతి, ముత్యాల సత్తిరెడ్డి, భిక్షపతి, భిక్షమయ్య, వాకిటి నర్సింహారెడ్డి, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, బడుగు శ్రీకాంత్, బి.శ్రీశైలం, పాల పరమేశ్, రాఘవేంద్ర, మేడి సత్యనారాయణ, జ్యోతి, శ్రీకాంత్, భరత్ పాల్గొన్నారు.



భువనగిరి ఎంపీఓగా దినాకర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండల పంచాయతీ ఆఫీసర్‌గా బుధవారం ఎం.దినాకర్ పదవి బాధ్యతలు స్వీకరించారు.కాగా ఆయన రాజపేట మండలం ఎంపీఓగా పనిచేస్తుండగా బదిలీపై భువనగిరి వచ్చారు. భువనగిరి ఎంపీఓ పనిచేసిన అనురాధాదేవి బదిలీపై వెళ్లారు.

ఎన్‌పీఆర్డీ జిల్లా మహాసభల కరపత్రం విడుదల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 30, 31వ తేదీల్లో రామన్నపేట మండల కేంద్రంలో జరిగే వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎన్‌పీఆర్‌డి జిల్లా అధ్యక్షులు సూరుపంగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. బుధవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మహాసభల పోస్టర్‌ను కలెక్టర్ హనుమంతు కె.జెండగే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రజా ప్రభుత్వంలో వికలాంగులకు ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు జీఓను విడుదల విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కన్వీనర్ కొత్త లలిత, పాండాల కే.అంజన్, పి.గోపి పాల్గొన్నారు.



మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత బుధవారం హైదరా బాదులో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం కండువాను సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి కోసం కన్న కలలు సహకార మయ్యేటట్టు చూడాలని భగవంతుని ప్రార్థించినట్టు తెలిపారు.

అడ్డగూడూర్ : మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి కేకు కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ సింగిల్‌విండో చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మోత్కూర్ మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాముల అయోధ్య, మాదాను అందోని, కొండంపేట మాజీ సర్పంచ్ ఇటికాల కుమారస్వామి, మండల పట్టణ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, గూడెపు పరమేష్, గూడెపు నరేష్,దాసరి బాలరాజు, బాలెంల అరవింద్, బాలెంల మల్లయ్య, గజ్జెల రవి, కిరణ్, పయ్యావుల మహేష్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండల కేంద్రంలోని సుభాష సెంటర్‌లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, వేమవరం సుధీర్ బాబు, సాల్వేరు అశోక్, రేఖ యాదయ్య, పున్న వెంకటేశం, ఎండి అమేర్, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, రామిణి లక్ష్మణ్, లవణం రాము, బాలగోని శివ, బొడ్డు అల్లయ్య, ఆవుల నరేందర్, ఆవుల శ్రీధర్, బొడ్డుపల్లి రాజు, కంచి నరసింహ, బండ శ్రీనివాస్‌రెడ్డి, కల్లూరి నరేష్, గర్దాస్ విక్రమ్, గంగుల రాఘవరెడ్డి, గోదా సు ప్రవీణ్, జాల అమరేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.


భువనగిరిలో..


రామన్నపేటలో...

మోత్కూరు :మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబొయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు తీపిరెడ్డి మెగారెడ్డి, కొణతం యా కూబ్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ బశిపాక లక్ష్మి మునిసిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మండల మహి ళా అధ్యక్షురాలు మల్లం అనిత, మున్సిపల్ మహిళ అధ్యక్షురాలు కట్ట ఇంద్ర జ్యోతి,జిల్లా నాయకురాలు మర్రి అనిల్ కొండ సోమల్లు, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, మండల యూత్ అధ్యక్షులు గనగాని రాజేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని పైలాన్ పార్కులో మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్‌చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, యాట యోగానందం, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, కొత్త పర్వతాలుయాదవ్, సుర్వి మల్లేశ్‌గౌడ్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, కానుగు బాలరాజు, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, బాతరాజు యాదయ్య, ఎంఎస్.గౌడ్, ఎమ్‌డి.అత్తార్‌పాషా పాల్గొన్నారు.


మోత్కూరులో...





వసతి గృహాలలో చదివే విద్యార్థులకు మెస్‌కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం యాదగిరి గుట్ట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుంది. మహిళల విద్యార్థులకు బాత్ రూమ్ శుభ్రంగా లేకపోవడం మూలంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. లైబ్రరీ సౌకర్యాలు లేకపోవడం మూలంగా విద్యార్థుల అధ్యయనంతో పాటు వారి భవిష్యత్ పైన కూడా ప్రభావం పడుతుందన్నారు.పాఠశాలలో పారిశుధ్యకార్మికులు లేకపోవడం మూలంగా పాఠశాల ఆవరణమంతా శుభ్రంగా లేకపోవడం, మంచినీటి సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో వైరల్ ఫీవర్ తో పాటు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. పాఠశాలలో పురాతన భవనాలు కుంగి పోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పాఠశాలలు మార్చడం జరుగుతుందన్నారు.దీని మూలంగా అనేకమంది విద్యార్థులు చదువుకునే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కంబాల నరసింహ, శివ పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోటకొండూర్

ఈనెల జూలై 27, 28 తేదీలలో రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎల్ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న సీఐటీయూ రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో శిక్షణా జయప్రదం కోసం కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ఇన్‌చార్జి లిగోసంగి పరమేష్ భోగారం వీరస్వామి హమాలి సంఘం నాయకులు తొండల సతీష్, మండలనాయకులు అమ్మనబోలు పాండు, వంగపల్లి దయాకర్, ఆడేపు శ్రీధర్, వెంకటయ్య, బోట్ల లక్ష్మీనరసింహ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలని, ఖమ్మంకు నీటి తరలింపును అడ్డుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం ఎడమ కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీటిని వృథా చేస్తున్నారని ఆరోపించారు. సాగర్ ఎడమ కాలువ మీద ఉన్న తూములని మొత్తాన్ని మూసేసి ఖమ్మం జిల్లాకి తాగు నీరు సాకుతో ఎడమ కాల ద్వారా నీటిని తరలిస్తున్నారని విమర్శించారు. సాగర్ ఎడమ కాలవ ద్వారా ఫ్రీడల్ ఛానల్ లేక తిరువూరు నుండి పరిస్థితి లేదని వారన్నారు వెంటనే అధికారులు స్పందించి లింకు చెరువుల ద్వారా ఫీడల్ చానల్ ఏర్పాటు చేసి యుద్ధప్రాధిపతిగా పైన చెరువులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లోకల్ లారీలకు లోడింగ్ చేపట్టాలని ధర్నా

నవతెలంగాణ-చివ్వెంల

ఇతర రాష్ట్రాలకు కాటన్ బిల్స్‌ను ఎగుమతి చేసేందుకు లోకల్ లారీలకు అనుమతి ఇవ్వాలని సూర్యాపేట లారీ యజమానుల సంఘం సభ్యులు జిల్లా కేంద్రంలోని బలరాం తండాలో ఉన్న సిడబ్ల్యుసి గోడౌన్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సూర్యాపేట లారీ యజమానుల సంఘం అధ్యక్షులు అనంతుల కృపాకర్ మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాలకు చెందిన లారీలకు అనుమతులు తక్షణమే రద్దు చేసి స్థానికంగా ఉన్న లారీలకు లోడింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. నేటి నుంచి మూడు రోజుల పాటు గోడౌన్ ఎదుట నిరసన కార్యక్రమం చెపడుతున్నట్లు వెల్లడించారు. తమకు లోడింగ్ పెట్టేవరకు ఇతర రాష్ట్రాల లారీలను గోడౌన్ లోపలికి అనుమతి ఇవ్వబోమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుండు సురేష్, శ్రీను, వీరస్వామి, రాంబాబు, మల్లేష్, రాములు, శ్రీను, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో బయటపడ్డ ఘరానా మోసాలు

- పలు దుకాణాలపై కాపీ రైట్స్ అధికారుల తనిఖీలు
- నాణ్యతలేని వైర్లను అమ్ముతున్న హనుమాన్ ఎలక్ట్రిక్ షాప్ నిర్వాహకులు
- రూ 22 లక్షల విలువ గల 16 వైర్ బ్యాగులు స్వాధీనం
- కిరాణం షాపులో రూ 1.21 లక్షల విలువ గల కల్తీ మస్కిటో అగరబత్తుల లభ్యం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండలోని పలు దుకాణాల్లో నిర్వహకులు ఘరానా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రజలకు బ్రాండెడ్ పేరుతో నాణ్యతలేని కరెంటు వైర్లను అమ్ముతున్న నిర్వాహకులపై కాపీరైట్స్ ముంబై అధికారులు, నల్లగొండ వన్ టౌన్ పోలీస్ బృందంతో కలిసి కొరడా చూపించారు. నల్లగొండ లో గల పలు ఎలక్ట్రికల్ షాప్ లో ఐపి ఇన్వెస్టిగేషన్ ముంబై అధికారులు, వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నల్లగొండ పోలీస్ బృందంతో కలిసి సోదాలు నిర్వహించారు. స్థానిక ప్రకాశం బజార్ లోగల హనుమాన్ ఎలక్ట్రికల్ షాపు నిర్వాహకులు కొన్ని నెలలుగా గోల్డ్ మెడల్ కంపెనీ పేరు చెప్పి నాణ్యతలేని కరెంటు వైర్లు అమ్ముతున్నట్లు సమాచారం తో సోదాలు నిర్వహించారు. దాదాపు 22 లక్షల నకిలీ నాణ్యతలేని 16 వైర్ల బ్యాగులను స్వాధీన పరుచుకున్నారు. అదేవిధంగా నల్గొండ పట్టణంలోని షేర్ బంగ్లా పద్మావతి కిరాణా జనరల్ స్టోర్ లో స్లీప్ వెల్ కంపెనీ పేరుతో నకిలీ కల్తీ అగర్బత్తులు దాదాపు 1. 21 లక్షల విలువ గల ఏడు బాక్సులను స్వాధీన పరుచుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. గత వారంలో కూడా హైదరాబాద్ పట్టణంలోని జుమ్మేరాత్ బజార్లో ఎలక్ట్రిక్ షాపులపై కూడా సోదాలు నిర్వహించి దాదాపు 80 లక్షల నాణ్యతలేని ఎలక్ట్రిక్ వైర్లను స్వాధీనపరుచుకున్నారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నాణ్యత లేనీ వస్తువులు ప్రజలకు హాని కలిగించే వస్తువులను అమ్ముతున్న మదన్, శ్రీనివాస్ నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపీ ఇన్వెస్టిగేషన్ అధికారి ఇజార్, పట్టణ వన్ టౌన్ ఎస్సై లు, సందీప్ రెడ్డి, శంకర్, కాపీరైట్ అధికారులు ఇక్బాల్ ఖాద్రి, దినేష్ శెట్టి, సంతోష్, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లలో పురుగులు

- విచారణలో వెలుగులోకొచ్చిన సంఘటన
- విచారణ చేసిన సీడీపీవో స్వరాజ్యం
- నాణ్యమైన గుడ్ల సరఫరా చేయడం లేదంటున్న లబ్దిదారులు

నవతెలంగాణ-భువనగిరి



అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు పిల్లలకు బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యం ఉన్నప్పటికీ ఆ దిశగా జిల్లాలో చర్యలు సాగడం లేదు. జిల్లా వ్యాప్తంగా 901 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాలకు ప్రతినెల ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏజెన్సీల ద్వారా నాణ్యమైన గుడ్లను సరఫరా చేయవలసి ఉంటుంది. సకాలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు అందించకపోవడంతో గుడ్లు కుళ్లిపోయి పురుగులు ఉంటున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ పరిస్థితి నెలకొందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని బంజారాహిల్స్ అంగన్‌వాడీ కేంద్రంలో లబ్దిదారులు సంధ్య భర్త సక్కునాద్ స్థానిక అంగన్‌వాడీటీచర్ గుడ్లను ఈ నెల 19న 15 రోజులకు సంబంధించిన 15 గుడ్లను అందజేశారు. బుధవారం గుడ్లను వేసుకోవడం కోసం లబ్దిదారుని భర్త తీసే సరికి అందులో పురుగులు వచ్చినట్లు సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో భువనగిరి సీడీపీవో రేఖల స్వరాజ్యం కేంద్రానికి ఆకస్మిక తనిఖీ చేసి విచారణ చేపట్టారు. కొత్త స్టాకే పంపిణీ చేశామని కానీ గుడ్డులో పురుగులు ఎలా వచ్చాయో తమకు తెలియదని అంగన్‌వాడీ టీచర్ చెప్పారు. సక్కునాద్ ఇంటింటి వెళ్లి విచారణ చేశారు.అనంతరం కేంద్రంలో కొన్ని గుడ్లను పరిశీలన చేయక అన్ని మంచిగానే ఉన్నాయి. ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న అంగన్ వాడీ కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన కేంద్రాల్లో దుస్థితి ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏజేన్సీ నిర్వహకులు నాసిరకమైన గుడ్ల సరఫర చేయ్యడంతోనే ఇలా జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలలో తరచు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి లబ్దిదారులు ఆరోపిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం-స్వరాజ్యం.

నాణ్యతలేని గుడ్లను సరఫరా చేసిన ఏజెన్సీపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని భువనగిరి సీపీడీవో రేఖల స్వరాజ్యం పేర్కొన్నారు. నాణ్యమైన గుడ్లను పంపిణీ చేయడానికి కృషి చేస్తాం.

ఎస్ఎల్‌బీసీ సొరంగానికి నిధులు కేటాయించి పూర్తిచేయాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ జిల్లా శాశ్వత నీటి పరిష్కారానికి ఎస్-ఎల్‌బీసీ సొరంగమే శరణ్యమని, సొరంగానికి రాబోయే శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో తగిన నిధులు కేటాయించి కాలపరిమితి నిర్ణయించి పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండలోని టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన రాజకీయ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్-ఎల్‌బీసీ స్వరంగం పూర్తి చేస్తుందని జిల్లా ప్రజలకు వాగ్దానం చేశారని గుర్తు చేశారు.గతంలో కేటాయించిన బడ్జెట్ కంటే ఎక్కువ నిధులను కేటాయించి పూర్తి చేయాలన్నారు. సొరంగం పనులు 34.37 కిలోమీటర్లు తవ్వారని ,మిగిలిన 9.5 కిలోమీటర్లు తవ్వాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 8 మాసాలు కావస్తున్న జిల్లా మంత్రులు ఈ ప్రాజెక్టు పూర్తికి కావల్సిన చర్యలు తీసుకోలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటన సందర్భంగా పాలమూరు, రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకంగురించి మాట్లాడరే తప్ప ఎల్ఎల్‌బీసీ సొరంగం గురించి మాట్లాడలేదన్నారు. 18 ఏండ్లు గడిచినా సొరంగం పనులు పూర్తి కాకపోవడం ఆందోళనకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం కాలంలో తగిన నిధులు కేటాయించకపోవడంతో పనులు నత్తనడకన నడిచాయన్నారు. 2018 జులైలో సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం పర్యటించి జరుగుతున్న పనులు పరిశీలించి అప్పటి ఇరిగేషన్ శాఖ మాత్యులు హరీష్‌రావు , జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కి పలు మార్లు లేఖలు రాసి ఆందోళనలు చేసినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిధుల్లోనూ వివక్షత చూపిందన్నారు. ప్రభుత్వాలు నిర్ణయించిన కాలపరిమితిలో తగిన బడ్జెట్ కేటాయించకపోవడం వలన బడ్జెట్ అంచనాలు పెరిగాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో సుమారు రూ.2వేల కోట్లను కేటాయించి పూర్తి చేయాలన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నల్లా వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం నేరేడు కొమ్మ మండల కార్యదర్శి నాగటి నాగరాజు, ఓ. యాదగిరి, బిజిలి.లింగయ్య ,ఎండి రహీం, నల్ల సైదులు, నల్ల శ్రీనివాసు, కే .జంగయ్య ఆర్. ముత్యం, ఎండి ఇక్బాల్, దానయ్య, కే .అంజమ్మ, ఇందిరమ్మ, లక్ష్మమ్మ ఆంజనేయులు, జమురు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం పట్ల నిరసన

నవతెలంగాణ-రామన్నపేట



కేంద్రబడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాదె నరేందర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రధాని మోడీ బడ్జెట్ కేటాయింపులో దేశంలోని అన్ని రాష్ట్రాలను ఒకే తీరుగా చూడలేదన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కందుల హనుమంతు, భావాండ్లపల్లి బాలరాజు, పిట్టల శ్రీనివాస్,సీఐటీయూ నాయకులు గోరిగ సోములు, భావండ్లపల్లి సత్యం, కుందూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల్లో జాప్యం చేయొద్దు

- నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పర్కిరించాలని, ప్రజా ఫిర్యాదుల్లో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశించారు. బుధవారం నాగార్జునసాగర్ విజయపురి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి సర్కిల్ సీఐ బీసన్న, ఎస్ఐ సంపత్ గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్‌హెచ్ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవే వెంట దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి పెట్రొలింగ్ నిర్వహించాలన్నారు. నాగార్జునసాగర్ రెండు రాష్ట్రాలకు సరిహద్దు లో అక్రమ గంజాయి రవాణా జరగకుండా అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు.

మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన

నాగార్జున సాగర్ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి మండల పోలీసు స్టేషన్ పరిధిలోని విశేష స్పందన వచ్చింది. ఫిర్యాదారులతో నేరుగా మాట్లాడి, పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, విజయపురి సర్కిల్ సీఐ బీసన్న, ఎస్ఐ సంపత్ గౌడ్ పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్, నవ్య క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 800 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్, నవ్య క్లబ్ అధ్యక్షులు బి ప్రకాష్ రావు, ఎస్ రమాదేవి, చార్టర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, డి సి ఎస్ రామ్మోహన్‌రావు, క్లబ్ కార్యదర్శి ఎస్ సూర్యచంద్రరావు, ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, దుస్స సత్యనారాయణ, సంధినేని వెంకటేశ్వరరావు, నవ్య క్లబ్ కార్యదర్శి వై. రఘునమ్మ డి. పద్మజ, బి. శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి



- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట

బ్యాంకు ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.బుధవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన కొటక్ మహేంద్రా బ్యాంకు నూతన బ్రాంచ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ను ఉపయోగించి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. చిరు వ్యాపారులకు రుణాలు అందించి ఆర్థికంగా వారు బలోపేతం కావడానికి సహకరించాలని పేర్కొన్నారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంతో మరింత సేవలు అందించాలని కోరారు. జిల్లా కేంద్రంలో 120 వ బ్రాంచ్‌ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట కోటక్ మహేంద్ర బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు రఘు ప్రసాద్, మన్నెం గోపిక, ఏరియా మేనేజర్ ప్రవీణ్ కుమార్, రీజినల్ మేనేజర్ నటరాజ్ బొకే, సుధా బ్యాంకు ఛైర్మన్ మీలా మహదేవ్, సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్, వ్యాపారస్తులు నరేంద్రుని శ్రీధర్, నరేంద్రుని విద్యాసాగర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెప్పుడు బాగు చేస్తారో..?



- గుంతలతో ప్రయాణికులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

రహదారిపై అడుగడుగునా గుంతలు పడడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామం నుండి కేకేతండా, గోవింద్ తండా, వాలుతండా చీకటిమామిడి వరకు ఉన్న రోడ్డు ఏడు కిలోమీటర్లు ఉంది.ఈ రోడ్డు గుండా నిత్యం రాకపోకలు సాగుతాయి.రోడ్డు మాత్రం అధ్వానంగా ఉంది. రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది.తారురోడ్డు వేసి పదేండ్లవుతున్నా మరమ్మతులు చేపట్టలేదు.ప్రభుత్వాలు మారినా రోడ్డు పరిస్థితి ఇంతేనని వాహనదారులు మొరపెట్టుకుంటున్నారు.ఈ రోడ్డుపై ఉన్న గుంతల్లో పడి ప్రమాదాలు జరిగాయి.వాహనాలు డ్యామేజ్ కూడా చాలా అవుతున్నాయని వాహనాల డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఈ రోడ్డు స్థితిగతులు, అవస్థలు గమనిస్తూ కూడా మరమ్మతులు చేపట్టడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.ఈ తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ఇలా ఉంటే ప్రయాణం ఎలా ?

చౌదర్‌పల్లి గ్రామస్తుడు-ఎస్.విజయ్‌కుమార్‌రెడ్డి



మర్యాల నుండి, చౌదర్ పల్లి,కేకేతండా, చీకటిమామిడి వరకు వెళ్లే గ్రామీణ రోడ్లు పూర్తిగా శిథిలమ య్యాయి .గజానికొక గుంత ఉండడంతో రోడ్డుపై ప్రయాణాలు చేయడం వాహనదారులకు గగనంగా మారింది. ఏండ్ల కింద వేసిన రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో గుంతలమయంగా మారాయి.దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

డ్రమ్ సీడర్‌తో కూలీల ఖర్చు ఆదా చేయొచ్చు

- కేవీకే శాస్త్రవేత్త అరిగెల కిరణ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



డ్రం సీడర్‌తో కూలీల ఖర్చు ఆదా చేయచ్చని కేవీకే శాస్త్రవేత్త అరిగెల కిరణ్ అన్నారు. మండలంలో వివిధ రైతుల వరి, పత్తి, పెసర పంటలను బుధవారం ఆయన పరిశీలించి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతిని ఉపయోగించడం వల్ల నార్లు పెంచి, నాటేసే అవసరం లేదన్నారు.విత్తన మోతాదును సగానికి సగం తగ్గించవచ్చని తెలిపారు.నాటు వేయడం కంటే డ్రమ్ సీడర్‌తో వేసిన వరి 5 - 7 రోజులు ముందుగా కోతకు వస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం పత్తిపంట 35-45 రోజుల దశలో ఉన్నదన్నారు. రెండు మూడు రోజులు వర్షాలు కురవడం, నేలలో తగిన తేమ ఉండటం వలన ప్రస్తుతం ఎరువులను వేసుకోవడం అనుకూలమన్నారు. వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన రసం పీల్చే పురుగులు అయిన పచ్చ దోమ, తెల్లదోమ కనిపించిన వెంటనే వేపనూనె 5 మిల్లిలిటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.కవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ మాట్లాడుతూ పసుపురంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలని తెలిపారు.వర్షాలు కురుస్తున్నం దున పంటనుండి వర్షపునీటిని తీసివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ సంతోష్, రైతులు సయ్యద్, బంటుహుస్సేన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు దండెంపల్లి సరోజ



నల్గొండ కలెక్టరేట్:పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు దండెంపల్లి సరోజ ఆరోపించారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులను, విదేశీ పెట్టుబడి దారుల సంతృప్తి పరచడం తప్ప దేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు. ఆహార ఉత్పత్తి ధరలు 3.8 నుండి7.5శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్‌లో ఆహార భద్రతకు 2,12 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో 2000 వేల కోట్ల రూపాయలు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తే ఆహార భద్రతను పూర్తిగా విస్మరించినట్టుగా ఉందన్నారు.



రక్తదానం ప్రాణదానంతో సమానం

- చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రక్తదానం ప్రాణదానంతో సమానమని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో అమరులు మర్రి నర్సిరెడ్డి,సుక్క అబ్బయ్య,నడికుడి శంకరయ్య,నడికుడి బచ్చయ్యల 25వ వర్ధంతిని పురస్కరించుకొని ఎంఎన్ఆర్ ట్రస్ట్ సహకారంతో డీవైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. హత్యల్లో ప్రాణాలు కోల్పోయిన అమరుల జ్ఞాపకార్థం మరి కొంతమందికి ప్రాణం పోసేందుకు రక్తం సేకరించడం పుట్టపాక సీపీఐ(ఎం) నాయకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ప్రతి ఏడు జూలై 24న యువకుల నుంచి రక్తం సేకరించి నల్లగొండలోని రెడ్‌క్రాస్ సొసైటీకి, ప్రభుత్వాస్పత్రికి అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ రక్తదానం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడిన వారు అవుతారన్నారు.పుట్టపాక యువకులను స్ఫూర్తిగా తీసుకొని యువజన సంఘాలు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్,రాష్ట్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి,డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్,ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, స్థానిక యువజన సంఘం నాయకులు దొంతగోని అమరేందర్, కొత్త శ్రీకాంత్ పిట్ట ప్రసాద్,ఎంఎన్ఆర్ ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్‌రెడ్డి,సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ మర్రి వసంత ,ఉప సర్పంచ్ వర్గాల చంద్రశేఖర్, పలువురు నాయకులు యువకులు పాల్గొన్నారు.

ఆగస్టు 25న సూర్యాపేట జిల్లాస్థాయి పాటల పోటీలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఆగస్ట్ నెల 23 మరియు 24 25 తేదీలలో రెండు తెలుగు రాష్ట్రాల కలోత్సవాలలో భాగంగా ఆగస్టు నెల 25వ తేదీన పట్టణంలోని గాంధీ పార్క్ సెంటర్ లో రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పాటల పోటీలనుఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య భజన మండలి వ్యవస్థాపకుడు బాచి మంచి కొండయ్య తెలిపారు ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగారూ. 6000,ద్వితీయ బహుమతిగా రూ.5000, తృతీయ బహుమతిగా రూ.4000, చతుర్థ బహుమతిగా రూ.3000, పంచమ బహుమతిగా 2000 రూపాయలతో పాటు షీల్డ్ ప్రశంసాపత్రం,గురువులకు సన్మానం ఉంటుందన్నారు ఈ పోటీలకు ప్రత్యేక రుసుము 100 రూపాయలు చెల్లించాలన్నారు.వివరాలకు ఆర్గనైజర్ చెప్పిడి భిక్షం 9441562007కు సంప్రదిం చవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ,జొన్నలగడ్డ గోవింద్, ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.



పల్లా రామకృష్ణ మృతి పెరికసంఘానికి తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని శ్రీరంగపురానికి చెందిన పల్లా రామకృష్ణ మృతి పెరిక సంఘంతో పాటు విద్యారంగానికి తీరని లోటని పెరిక సంఘం రాష్ట్ర నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ,పెరిక హాస్టల్స్ రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల. నాగార్జున అన్నారు.బుధవారం రామకృష్ణ పెద్దకర్మ సందర్భంగా వారి నివాసంలో స్థానిక సంఘం నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఇతరులకు ఆదర్శంగా జీవించారన్నారు.ఆయన మృతి విద్యారంగానికి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ రిటైర్డ్ డీజీ బచ్చు సైదయ్య, జిల్లా నాయకులు సముద్రాలరాంబాబు,గుండాగోపీనాథ్,పల్లా వీరయ్య, గోపయ్య, కన్నె కొండల్‌రావు, వనపర్తి ఉపేందర్, జుట్టుకొండ వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తా

- డీబీసీడీఓ అనసూయ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని డిబిసిడిఓ అనసూయ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పాఠశాలను సందర్శించిన డిబిసిడిఓ అనసూయ పాఠశాలలోని విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థులకు వండిన వంటలను పరిశీలించారు. ఈ మేరకు పాఠశాలలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జులై 25, 2024 | www.navatelangana.com

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పెద్దవూర

టీఎస్‌యుటిఎఫ్ పెద్దవూర మండలం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా మెంబర్షిప్ క్యాంపెనింగ్ నిర్వహిస్తున్నామని ఆ సంఘం మండల అధ్యక్షులు సయ్యద్ మియా అన్నారు. బుధవారం మండలంలోని నాగార్జున సాగర్ పైలాన్ లోని శ్రీ వేమూరీ అభిరామేశ్వరరావు ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో మెంబర్‌షిప్ క్యాంపియన్ నిర్వహించి మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారని, విద్యార్థులు కూడా చక్కగా హాజరవుతున్నారని తెలిపారు అందుకు టీఎస్ యుటిఎఫ్ తరపున ప్రతి ఒక్కరికి ఉద్యమ అభినందనాలన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న సెమీ రెసిడెన్స్ విధానాన్ని సంఘం తరపున ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ వెంకటేశం , జిల్లా కార్యదర్శి వడిత్య రాజు, సీనియం కార్యకర్తలు సహదేవి మేడం, రామకృష్ణారెడ్డి,మన్యం వెంకటేశ్వర్లు, నరసింహారావు, నరసింహ, చైతన్య, రామాత్ కృష్ణ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన

- 9 నెలలుగా వేతనాలు లేవు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గతంలో పోరాటాలు చేసి సాధించుకున్న డిమాండ్లను ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ 9 నెలలు వేతనాలు లేకుండా ఎలా బతకాలని కార్మికులు వాపోతున్నారు గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం కార్మికులు భిక్షాటన చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాన్ని సుందరీ కరణం చేసి గ్రామాలను పరిశుభ్రతంగా ఉంచడంలో కార్మికుల శ్రమ ఎంత గొప్పదో వారికి ఇచ్చే వేతనాలు తక్కువ అయినప్పటికీ వారు గ్రామానికి సేవ చేస్తున్న పరిస్థితి డిమాండ్ల సాధన కోసం ఈ నెల 30న చేపట్టే చలో అసెంబ్లీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం ఈశ్వర్, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎగువ నుంచి కృష్ణానదికి వరద

- ఆయకట్టు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు
- ఇప్పటికే సాగర్ ఆయకట్టులో ముమ్మరంగా సాగుపనులు
- ఇప్పటికే తాగునీటి అవసరాల కోసంఎడమ,కుడి కాల్వకు నీటి విడుదల



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎగువ నుంచి కృష్ణానదికి వరదనీరు భారీగావచ్చి చేరుతోందన్న వార్తలతో ఈ సారి సాగుకు ఢోకా ఉండదన్న ధైర్యంతో సాగుపనులను ముమ్మరం చేస్తున్నారు. ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు వరదలతో కృష్ణా నది ప్రవాహం క్రమంగా పెరుగుతుంది. కృష్ణా బేసిన్‌లో ఎగువన కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు ఇప్పటికే నిండు కుండలా మారాయి. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువన ఉన్న జూరాల రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెవటు పూర్తి స్థాయిలో నిండి వస్తున్న నీటిని వస్తున్నట్లు 1,83,656 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయానికి విడుదల చేస్తున్నారు. దీంతో ఈ నెలలోనే కృష్ణా జలాలు శ్రీశైలం నిండి నాగార్జునసాగర్ కు చేరుకుంటుందన్న వార్త సాగర్ ఆయకట్టు రైతుల్లో ఆనందం నింపుతోంది.

ఈ నెలలోనే వరద నీరు సాగర్ జలాశయానికి చేరే అవకాశం ఎగువనున్న కర్ణాటక రిజర్వాయర్ల నీటిని విడుదల చేయడంతో తెలంగాణ పరిధిలోని జూరాలకు కృష్ణాజలాలు వచ్చి చేరుతున్నాయి. అయితే ఇప్పటికే జూరాల ప్రాజెక్టులో 90టీఎంసీల పూర్తి స్థాయి నీటిమట్టం ఉండటంతో.. ఎగువ నుంచి వచ్చే వరద నీటిని వెంటనే శ్రీశైలం డ్యాంకు విడుదల చేస్తున్నారు. దీంతో ఈ సారి కొంచం అలస్యమైన శ్రీశైలానికి నీళ్ల వచ్చి చేరుతుంది. బుధవారం నాటికి శ్రీశైలంలో 885 అడుగులకు ప్రస్తుతం 846 వద్ద నీరు నిల్వవుంది. మొత్తం 215.8070 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం 72.0497టీఎంసీలున్నాయి. ప్రాజెక్టు నిండడానికి ఇంకా 143 టీఎంసీలు అవసరం ఉండగా.. ఎగువ నుంచి వచ్చే 1,83,657 క్యూసెక్కుల వరద కొనసాగితే త్వరలో శ్రీశైలం డ్యాం నిండుతుందని, ఒక వేళ భారీ వర్షాలు పడితే అంతకన్నా ముందే నిండుతుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కూడా ఈ సారి ఖచ్చితంగా వరదనీరు వచ్చి.. జూలై ఆఖరుకు నీరు చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు. ప్రస్తుతన్న నాగార్జున సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 కాగా ప్రస్తుతానికి 503.50 అడుగుల వద్ద నీరు నిల్వ ఉంది. పుటిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 120 టీఎంసీల నీరు ఉంది. కుడి కాల్వద్వారా 5598 క్యూసెక్కులు,ఎడమ కాల్వద్వారా 2818క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 800 క్యూసెక్కుల నీటిని మొత్తం 9216 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

సాగర్ నిండితే ఈ ఏడాది నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల పరిధిలో వానాకాలం సాగుకు నీటిని ఇడుదల చేసే అవకాశం ఉంటుంది.

ఎడమ కాలువ పరిధిలోని రైతులు తాత్కలిక బోర్లు ఏర్పాటు

ఎడమ కాలువ పరిధిలోని రైతులు గత ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక కాల్వ రాక అనేక మంది రైతులు పంట నష్టపోయారు. ఈ ఏడాది పూర్తి స్థాయిలో ఎడమ కాలువ మీదా ఆధార పడకుండా తాత్కాలిక బోర్లను ఏర్పాటు చేసుకున్నారు. ఆగస్టు,సెప్టెంబర్ నెలలోనైన కాల్వ రాక పొద్ద అని తాత్కాలిక ఏర్పాట్లు చేసుకుని రైతులు ఎదురు చుస్తున్నారు.

ఆగని అక్రమ బియ్యం,గంజాయి రవాణా

- మంత్రి ఇలాక కావడంతో ప్రెస్టేజ్ గా తీసుకున్న పోలీసులు
- అక్రమార్కులను వదిలేది లేదు
- డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి



నవతెలంగాణ-మఠంపల్లి

ఇటీవల కాలంలో ప్రతిరోజు హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఏదో ఒకచోట అక్రమ రేషన్ బియ్యం, గంజాయి రవాణా జరుగుతూనే ఉంది. హుజూర్నగర్, కోదాడ ప్రాంతాలు రెండూ పౌరసరఫరాల శాఖ మంత్రి ఇలాగ కావడంతో పోలీసులు సైతం ప్రెస్టేజ్ గా తీసుకొని నిందితులను పట్టుకుంటున్నారు. అయినా దందా ఆగట్లేదని పలువురు అంటున్నారు. వివరాల్లోకెళితే హుజూర్నగర్ నియోజకవర్గంలో మట్టపల్లి వద్ద, కోదాడ నియోజకవర్గంలో రామాపురం వద్ద 2 సరిహద్దు రాష్ట్రాల మధ్య బోర్డర్ చెక్పోస్టులు ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల నుండి ఆంధ్ర నుంచి గంజాయి తెలంగాణ ప్రాంతానికి, తెలంగాణ నుండి రేషన్ బియ్యం, మద్యం విపరీతంగా ఆంధ్ర ప్రాంతంలోకి వెళుతున్నాయి. ఇటీవల ఆంధ్రాలో ప్రభుత్వ మారడం మద్యం ధరలు తగ్గడంతో మద్యం రవాణా తగ్గింది. గంజాయి,రేషన్ బియ్యం దందా ఎక్కువైంది. పౌరసం ఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కావటం రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అక్రమ రవాణా సరిహద్దులు దాడుచుండంతో పోలీసులు సైతం నిఘా పెంచారు. అడుగడుగున తనిఖీలు చేస్తున్న గంజాయి బ్యాచ్ రెచ్చిపోతోనే ఉంది. ఈబ్యాచ్ పోలీసులకు సవాల్ గా మారారు. 15 నుండి 30 సంవత్సరాల యువత గంజాయికి బానిసలుగా మారారు. సిగరెట్లలో గంజాయి పెట్టుకొని పాడుబడినఇళ్లలో,గుట్టల్లో, ప్లాట్లు పెట్టిన ప్రదేశాల్లో గంజాయి సేవిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పటికే కోదాడ డిఎస్పి పరిధిలో ఇటీవల కాలంలో 12 గంజాయి కేసులు నమోదు చేసి 15 కేజీల గజాయి స్వాధీనం చెసుకొని 87 మందిని అరెస్ట్ చేశారు. పదికి పైగా రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులు,మఠంపల్లి మండలంలో ఒకరైస్ మిల్లును సీజ్ చేశారు. గంజాయికి బానిసలు ఆయనవారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. యువకులకు అవగాహన కల్పిస్తున్న మార్పు కనిపించడంలేదు. పిల్లల తల్లిదండ్రులు సైతం పిల్లల తీరుని గమనించి సక్రమమైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యతవుంది. కఠినచర్యలు అవసరమైతే పీడి యాక్టులు: డీఎస్పీ శ్రీధర్ రెడ్డి గంజాయి,రేషన్ బియ్యం అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటు న్నామని, అనేకమందిని పై కేసులు పెట్టి జైలకు పంపామన్నారు. గంజాయి సేవించే వారిని గుర్తించేందుకు యూరిన్ కిడ్స్ సైతం వచ్చాయని,ఆటెస్టుల ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే పిడియాక్టులు సైతం పెడతామని హెచ్చరించారు.

ప్రతి సభ్యురాలూ ఆర్థికవేత్తగా ఎదగాలి



- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రతి సభ్యురాలు ఆర్థికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై సంఘాల పని తీరు, నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. అంతకుముందు మండల మహిళా సమాఖ్య నెలవారి సమావేశ ఎజెండా అంశాలను పరిశీలించి అధ్యక్షురాలు మంజులను అంశాల వారిగా సమీక్ష చేయవలెనని సూచించారు. అందులో భాగంగా సంఘాల నెలవారి సమావేశాలు క్రమం తపప్పకుండా నిర్వహించాలని, చర్చలు అర్థవంతంగా జరగాలని అన్నీ అంశాలను ప్రతి సభ్యురాలికి చెరవేయవలేనని ఆదేశించారు. బ్యాంక్ అంశాలకు సంబందించి జిల్లాలో 474 కోట్ల రూపాయలను వివిధ బ్యాంక్‌ల ద్వారా అందించామన్నారు. ఈఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 707 కోట్ల మహిళా సంఘాలకు అందించనున్నామని తెలిపారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలంటే ఏదైతే యూనిట్ నెలకొల్పలని, దానిపై సమగ్ర మైక్రోక్రెడిట్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. తద్వారా ఆదాయ వ్యయాలపై అవగాహన పేరుగుతుందని అన్నారు. మహిళలు మండలంలో ఏ విధంగా వ్యాపారాలు నిర్వహిస్తునారని, లబ్ధిదారులనుంచి వివరాలను తీసుకొని వారిని సభముఖంగా అభినందించి మిగత వారికి మార్గదర్శకంకావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మధుసూదన్ రాజు, అడిషనల్ డిఆర్డిఓ సురేష్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఎం అజయ్‌నాయక్, ఇన్‌చార్జి తహసీల్దార్ లాలూనాయక్, ఎంఈఓ రవి,సూపరింటెండెంట్ బాణాల శ్రీనివాస్, ఏవో కృష్ణ సందీప్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు రత్తయ్య, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, గోవిందు, మండల సమైక్య అధ్యక్షులు ఊటుకూరి మంజుల, కార్యదర్శి నాగమణి, కోశాధికారి ఉపేంద్ర పాల్గొన్నారు.

తండాలు గ్రామపంచాయతీలుగా ఉన్నతీకరణ చేయాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో 5848 తాండల్లో సుమారు 1271తండాలను మాత్రమే గ్రామపంచాయతీలుగా చేశారని కానీ అభివృద్ధి చేయలేదన్నారు. గతంలో ఏర్పాటు చేసిన తండా గ్రామపంచాయతీలకు పక్క భవనం నిర్మించకపోవడం వల్ల చెట్ల కింద పరిపాలన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వం లో సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో మిగిలిన తండాలను గ్రామపంచాయతీలుగా చేసి తాండలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.



పుస్తకాలు లేకుండా చదువు కొనసాగేదెలా

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నల్గొండ కలెక్టరేట్ : పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు దాటినా సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులకు నేటికీ నోటు పుస్తకాలు అందివ్వలేదని, నోటు పుస్తకాలు లేకుండా చదువు కొనసాగేదెలా అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రశ్నించారు. వెంటనే నోట్ పుస్తకాలతో పాటు, ప్లేట్లు, గ్లాసులు, పెట్టెలు, బట్టలు, చెప్పులు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో ఆ సంఘం ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించకపోవడం అన్యాయమని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని ఆరోపించారు. సంక్షేమ హాస్టలలో సమస్యలు తిష్ట వేశాయని తెలిపారు. మెనూ ఎక్కడా సక్రమంగా అమలు కావడం లేదని, కనీస నాణ్యత పాటించడం లేదని, విద్యార్థులు ఒక్కరు కడుపునిండా తినే పరిస్థితి లేదన్నారు. జిల్లా అధికారులు వెంటనే దీనిపై దృష్టి సారించాలని కోరారు. ఈ అధ్యయన యాత్రలో కులవృక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గాదే నరసింహ, బొల్లు రవీందర్, బొట్టు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

బొమ్మలరామారం: రేవంత్‌రెడ్డికి రాజకీయాలపై ఉన్న ప్రేమ, రైతులపై లేదని, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని భువనగిరి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అన్నారు. బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో బుధవారం రైతు వేదికలో వ్యవసాయ అధికారులను కలిసి పలు సమస్యల గురించి చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రైతులకు కూడా రుణాలు మాఫీ చేయాలని,ఏకకాల రైతులందరికీ ఒకేసారి రుణమాఫీ చేస్తానని చెప్పి విడుదల వారిగా ఇవ్వడంతో రైతులు అందరూ అయోమయ స్థితిలో పడ్డారన్నారు. బంగారంపై రుణాలు తీసుకున్న రైతులకు ప్రభుత్వం భేషరతుగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సందగళ్ళ పెద్దులు, సోషల్ మీడియా కన్వీనర్ కొండ్ర సాయికుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహదం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని, అంతేకాకుండా విద్యార్థి దశలో విద్యార్థులలో చురుకుదనాన్ని పెంపొందిస్తాయని కబడ్డీ మాజీ జాతీయక్రీడాకారుడు దేవరం రవీందర్ ఒడ్డి అన్నారు బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్ష సుప్తాహ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు పాఠశాల స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థుల కు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తాను జాతీయ స్థాయి క్రీడాకారుడుగా ఎదిగిన విధానాన్ని తన అనుభవాలను వివరిస్తూ కాబట్టి కోకో స్కిప్పింగ్ క్రీడలలో తన అనుభవాలను విద్యార్థినులకు వివరించారు ఆటలలో నైపుణ్యాలను విజయానికి దోహదపడే అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ లతీఫ్, ఫిజికల్ డైరెక్టర్ మర్ల జనార్ధన్‌రెడ్డి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇది కుర్చీ కాపాడుకొనే బడ్జెట్

- రాష్ట్రంపై కపట ప్రేమను చూపిస్తున్న కేంద్రం
- 8 మంది పార్లమెంట్ సభ్యులు ఉంటే ఏం ఒరిగింది
- రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ కుర్చీని కాపాడుకునే బడ్జెట్ అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్యతో కలిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని, తెలంగాణ అభివృద్ధికి బడ్జెట్ లో ఏమాత్రం నిధులు ఇవ్వకుండా కక్ష కట్టిందని, గతంలో నాలుగు పార్లమెంట్ సభ్యులుంటే ఇప్పుడు ఎనిమినిది మందిని గెలిపిస్తే... రాష్ట్రానికి ఏమొరిగిందని విమర్శించారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండికూడా ఏమిచేయలేక పోయారని అన్నారు. ఓ పక్క 16 మంది పార్లమెంట్ సభ్యులతో చంద్రబాబు విభజన హామీలు నెరవేర్చు కుంటుంటే... కేంద్ర ప్రభుత్వం తో రాసుక పూసక తిరిగిన రేవంత్ రెడ్డి ఏమి సాధించారో తెలంగాణ ప్రజలకు తెలియచేప్పాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తన అధికారం నిలుపుకోవడానికి కొన్ని రాష్ట్రాలకు మాత్రమే భారీగా నిధులు కేటాయించి పక్ష పాతంగా వ్యవహరించిందని ఆరోపించారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం ఇక్కడ పారిశ్రామీకాభివృద్ధికి, వరంగల్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్ట రీ, నవోదయ పాఠశాల లు,పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు ను జాతీయ ప్రాజెక్టు గా గుర్తించక పోవడం, ప్రాజెక్టు లను కేంద్రం చేపట్టక పోవడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ కు అన్యాయం జరుతుంటే తాము చూస్తూ కూర్చోమని, హక్కుల సాధనకు ఉద్యమి స్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ ఆర్వో మాలే శరణ్యా రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లి ఖార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్ మారగోని గణేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొండూరి సత్యనారాయణ, జమాల్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో శ్రీ లక్ష్మీనారసింహస్వామి వారి లడ్డూ ప్రసాదం పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రాష్ట్ర శాసనసభలో మంత్రులకు, సభ్యులకు, ఇతరులకు బుధవారం, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి లక్ష్మీ నార్సింహాస్వామి లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఇతర పార్టీ ప్రజాప్రతినిధులకు, పోలీసులకు, అసెంబ్లీ స్టాఫ్, జర్నలిస్టులకు స్వామి వారి లడ్డూ ప్రసాదం పంపిణీ చేశామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన రాష్ట్రం సుభిక్షంగా ముందుకుపోతుందన్నారు. రుణమాఫీ చేయడంతో రైతుల కుటుంబాల్లో పండుగ చేసుకుంటున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ప్రకటించినట్లుగా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని తెలిపారు. 31 వేల కోట్ల రుణమాఫీ చేసినందుకు తెలంగాణ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. 15 ఆగస్టు,తేదీ వరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, ఇతర మంత్రులకు రైతులపక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అధ్వానంగా రోడ్లు..

- ప్రమాదకరంగా మారిన గుంతలు
- ఇబ్బందుల్లో ప్రజలు



నవతెలంగాణ-చండూరు

పట్టణకేంద్రంలో రోడ్లు అధ్వానంగా మారాయి. వర్షాకాలం చినుకు పడితే చాలు చెరువులను తలపిస్తున్నాయి. ఐదు రోజులు గా కురుస్తున్న వర్షాలకు స్థానిక కస్తాలా ఎక్స్ రోడ్లో రోడ్ అంతా గుంతల మయంగా మరి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బస్టాండ్ వద్ద ఒక పెద్ద గుంటగా మారింది. బస్టాండ్ ఆవరణ మొత్తం బురదమయంతో పేరుకుపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

సంవత్సర కాలంగా రోడ్డు విస్తరణ పనులు

గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చండూర్ మున్సిపల్ రోడ్డు విస్తరణ పనులకు 30 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. కొంతమేరకు డ్రైనేజ్ పనులు చేపట్టింది. ఆ తర్వాత గవర్నమెంట్ మారడంతోఎనిమిది నెలలుగా రోడ్డు విస్తరణ పనులతో మున్సిపల్ ప్రజల్లో అవస్థలు పడుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులతో రెండుసార్లు సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు పనులు వెంటనే మొదలుపెట్టాలని అధికారులకు, గుత్తేదారుడుకి చెప్పిన కూడా పనులు ప్రారంభం కాలేదు. దీంతో మున్సిపల్ ప్రజలకు రోడ్డు నిర్మాణం పనుల వల్ల సంవత్సర కాలంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వెంటనే త్వరితగతిన పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు .

ఎనిమిది నెలలుగా ఎలాంటి పనులు చేయలేదు

జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్న చండూరులో రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోవడంతో మున్సిపల్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్ల వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చతికిలా పడిపోవటం శివన్నగూడ రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎనిమిది నెలలుగా మునుగోడు నియోజకవర్గం లో ఏ రోడ్డును పూర్తి చేసిన దాఖలాలు లేవు. సొంత నిధులతో అయినా అభివృద్ధి చేస్తాను అని చెప్పి పగల్బాలు పలికిన రాజగోపాల్ రెడ్డి ఆ మాట నిలబెట్టుకోవాలి.

IN THE COURT OF THE FAMILY CUM IIIRD ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT NALGONDA
G.W.O.P.No. 12 OF 2024

BETWEEN:-
Baireddy Vijay ....Petitioners
And
01.Mekala Sathish
02.To Whom So ever it may concern, ...Respondents.

To,
To Whom So ever it may concern

Take notice, that the petitioner filed the above GWO.P. to appoint him as guardian for the person of her minor grand children by name 1) Mekala Sai Deekshitha, D/o Mekala Sathish, Age: 15 Yrs, Occ: Student, R/o Palvai Village of Gurrampode Mandal, Nalgonda Dist. and the said petition is posted on 30-08-2024.

Therefore, if anybody has got any objection appear before the above court on 30-08-2024 the said date at 10:30 A.M. and submit in writing any representation or objection for such sale, otherwise the matter will be decided as per law.

(By order of the Court)
B. ASHOK KUMAR
SD.AFROZE
Advocates,Nalgonda.
Cell: 9951080839.
Dt : 24-07-2024,
NALGONDA.

NAME CHANGE

THADURU KISTAIAH S/o POSHAIAH, R/o. H.No. 1-8-275, SANTHOSH NAGAR , BHONGIR-508116 ,T.S. CHANGED MY NAME AS THADURI KISTAIAH FOR ALL PURPOSE

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE AT SURYAPET
O.S.No. 81 OF 2024

BETWEEN:
1.Butham Lingamma, W/o: late Butham Saidulu, Age: 41 years, Occ: House Wife,
2.Butham Jani, S/o: late Butham Saidulu, Age: 21 years, Occ: Student,
3.Butham Jani, S/o: late Butham Saidulu, Age: 21 years, Occ: Student,
4.Butham Ramulamma, W/o: Lingaiah, Age: 73 years, Occ: House Wife,
All are R/o: Kotapahad Village of Athmakur(S) Mandal, Suryapet District. ....Plaintiffs
AND
1.Butham Mallaiah
2. Whom May Concern ....Defendants

NOTICE

Please take notice that in the above matter the plaintiffs had filed case against defendant No.1 and defendant No.2 by mentioning as Whom May Concern, for declaration of Legal heirs of Deceased Butham Saidulu and the same is posted for appearance of any objection persons on 01-08-2024. As such anyone having any objection in above case, you are advised to appear on 01-08-2024 at 10-30 a.m., before the above said Hon'ble Court either in person or through your Advocate, Otherwise the matter will be heard and decided as per law.

// BY THE ORDER OF THE COURT//
SD/-.
BAGALA NARASIMHA,
Advocate,Suryapet.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT CHOUTUPPAL
O.S. NO.106 OF 2024

Between:
1. Mangalapally Muthyalamma W/o. Late Dasharatha aged about 64 years Occ :Household
2. Mangalapally Bhavya D/o. Late Sathyanarayana aged about 9 years Occ: Student, since minor rep.by her natural grandmother and guardian Mangalapally Muthyalamma

Both are R/o.Pochampally Town and Mandal Yadadri Bhuvanagiri District. ...Plaintiffs
and
1. The Tahsildar /Joint Sub Registrar, Choutuppal Mandal, Yadadri Bhuvanagiri District
2. To whomsoever it may concern ...Defendants

To
Whomsoever it may concern

NOTICE

General public is hereby informed that the above named plaintiffs filed the above suit for declare them as legal heirs and successors of deceased late Mangalapally Sathyanarayana, against the defendants. The said case is stands posted to 30.07.2024 for the appearance in any one is interested in the above matter he/she may appear personally or through an Advocate before the Hon'ble Court on 30.07.2024 at 10.30 a.m. and submit their case. Hence, this Notice.

// BY ORDER OF THE HON'BLE COURT //
RAPOLU VENU
ADVOCATE: CHOUTUPPAL.
DATE: 25-07-2024.

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు కోదాడ
O.S.No.60/2023

Between:
1. వేముల శ్రీనివాస్
2. వేముల శివ
ఇద్దరి నివాసం: కోదాడ పట్టణం,సూర్యాపేట జిల్లా. ....వాదులు
మరియు
1. పట్టికొండ విజయ్ శేఖర్
2. పట్టికొండ చంద్రశేఖర్
3. పట్టికొండ రాధ
అందరి నివాసం కోదాడ పట్టణం, సూర్యాపేట జిల్లా. ...ప్రతివాదులు

పైన పేర్కొనబడిన వాదులు మీపై దావాను పై కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు సమన్లు పంపిన తామీలు కావడం లేదు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీ హాజరు నిమిత్తం తేది:26.07.2024 వాయిదా కలదు. ఆ రోజు ఉదయం 10.30 గం||లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరుకాగలరు. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)
మాధవరపు రామకృష్ణ
న్యాయవాది,కోదాడ.
సెల్: 9059963997.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Shiliveru Saiteja, S/o. Gyaneshwar, R/o. Narketpally Village and Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If any body has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within 5 Days with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Plot No. B/31 to an extent of 222.22 Sq. Yards equivalent to 185.80 Sq. Meters in Sy.No. 126 of Yellareddygudem Revenue Village of Narketpally Mandal, Nalgonda District and bounded by :-
North: Plot No. B/26
South: 30 Feet wide Road
East: 20 Feet wide Road
West: Plot No. B/32

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **(1) Baddula Venkatesh and (2) Ponugoti Vanaja** is proposing to mortgage his / her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within 5 Days with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Plot No. 850 to an extent of 400 Sq. Yards equivalent to 334.4 Sq.Meters in Sy.Nos. 712, 713, 714, 716, 717 and 718 of Pochampally Revenue Village and Mandal, Yadadri Bhongir District and bounded by :-
North: 33 Feet wide Road
South: Plot No. 849
East: Plot No. 851
West: 33 Feet wide Road

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

అర్బన్ పార్కులో మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా పెద్దవూర మండలం పొట్టిసెలిమ దగ్గర వెలసిన సమ్మక్క సారక్క దేవాలయం లో తిరుమలగిరి సాగర్ మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నెల్లికల్ అర్బన్ పార్కులో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రైతు కమిటీ అధ్యక్షులు పగడాల పెద్దిరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్ గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాసిం, చింతలపాలెం ఎఫ్ ఆర్ సి కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, నెల్లికల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బ రమేష్, గోడుమడక యూత్ అధ్యక్షులు వీరబోయిన రామరాజు, గొడుమడక సర్పంచ్ సలహాదారు వీరబోయిన మల్లికార్జున్, కడారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ప్రహరీగోడ నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రంఅందజేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన కస్తూర్బా గాంధీ పాఠశాలలో 300 మంది విద్యార్థినులు చదువుతున్నారు, అడవిదేవులపల్లి గ్రామానికి బయట ఉన్నందున రక్షణకు ఇబ్బంది కలుగుతుందన్నారు. తక్షణమే పాఠశాలకు ప్రహరీ నిర్మించి విద్యార్థినులకు రక్షణ కల్పించాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో అద్దె భవనాలను నడుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనం నిర్మించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

రోడ్డుపనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరి నాట్లతో నిరసన

నవతెలంగాణ-చండూరు

అసంపూర్తిగా ఆగిన రోడ్డుపనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం కస్తాల చౌరస్తాలో రోడ్డు పై నిలిచిన వర్షపు నీటిలో వరి నారు నాట్లు వేసి వినూతనంగా నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల కావస్తున్నా రోడ్డు పనులు పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. పనులను పూర్తి చేయాలని ఆర్‌డిఓ కు,ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చామని అయినప్పటికీ పనులు పూర్తి చేయకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ, రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, భూతరాజు శ్రీహరి, అన్నపర్తి యాదగిరి, రావిరాల శ్రీనివాసులు, చిలుకూరి అశోక్, తిరందాసు దామోదర్, ఇరిగి ఆంజనేయులు, సోమ శంకర్, తడకమల్ల శ్రీధర్, చనగాని శేఖర్, తిరందాసు శ్రీను, పేర్ల గణేష్, దోటి శివ, భూతరాజు స్వామి, కటికం నరేష్, గండు శ్రీకాంత్, భూతరాజు వేణు, చిట్టిప్రోలు వెంకటేశం, పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షులుగా కమల్ హాసన్, కిరణ్

నవతెలంగాణ-వేములపల్లి

తెలంగాణ రాష్ట్ర సాంస్కృత విభాగం అధ్యక్షులుగా మండలంలోని సల్కునూరు గ్రామానికి చెందిన కమలహాసన్ తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులుగా నకరికంటి కిరణ్ కుమార్ బుధవారం ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కళాకారులకు గత ప్రభుత్వం సాంస్కృతిక సారధి పేరు మీద 550 ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇచ్చిన ఉద్యోగాలలో ఉద్యమానికి సంబంధంలేని వారికి కేటాయించడం జరిగిందన్నారు. అర్హులైన కళాకారులకు అన్యాయం జరిగిందన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా చిట్యాల పట్టణానికి చెందిన మాస శ్రీనివాస్ ని నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాస శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

శాకంబరీ దేవిగా అమ్మవారు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని అవంతిపురం గ్రామంలో సరస్వతి దేవాలయంలో అమ్మవారికి బుధవారం శాకంబరిదేవిగా అలంకరించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారికి వివిధ రూపాలతో అలంకరించి పూజలు నిర్వహిస్తారు .అందులో భాగంగా అమ్మవారికి కూరగాయలతో అలంకరణ చేసి పల్లకిలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ త్రిపురనేని శరత్ బాబు రామకోటేశ్వరరావు ,సత్యనారాయణ, జయశంకర్ ,రాంప్రసాద్ రామ్మూర్తి ,ఆలయ పూజారులు పరశురాం ,రాధాకృష్ణమాచార్యులు ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

వీధి కుక్కల బెడద తప్పేదెప్పుడు ?

- బట్టుగూడెంలో బుధవారం మూడు మేకలను చంపేసిన కుక్కలు
- బయాందోళనలో బట్టుగూడెం ప్రజలు
- గతంలో పోతునూరు లో 12 మంది పై దాడి



నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా, పెద్దా అని తేడా లేకుండా అందరి పైన దాడి చేస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువుల పై కుక్కలు దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాలపాలవుతున్నారు.బట్టుగూడెం, పోతు నూరు, వెల్మ గూడెం, చింతపల్లి, ఇలా మండలం లోని ఏ గ్రామం లో సూసిన ఒక్కొక్క గ్రామం దాదాపుగా 100 పైగా కుక్కలు వున్నట్లు సమాచారం.



ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు...!

మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల దాడిలో పలువురికి చెందిన ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు మృత్యువాత పడ్డ సంఘటనలు సైతం ఉన్నాయి. 15 రోజుల క్రితం పోతునూరు లో 12 మంది పై దాడి చేశాయి. బట్టుగూడెం లో రెండు నెలల క్రితం సముద్రాల భాస్కర్ అవుదూడను చంపేసాయి. అదే గ్రామం లో ఆరు నెలల క్రితం గుంటుక కోటిరెడ్డి రైతు నాలుగు గొర్లను చేంపేసాయి.బుధవారం ఇదే గ్రామం లో 20 కుక్కలు మందలో ప్రవేశించి 05 మేకలపై దాడి చేసి తిన్నాయి. గత వారం రోజుల క్రితం పోతునూరులో గేదెలు ఆవులు పై దాడి చేశాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఉట్లపల్లి, పులిచర్ల, పాల్తీ తండా మండలంలో కుక్కల వల్ల మండలం లో నష్టం జరుగలేని గ్రామమే లేదంటే అతిశోయోక్తి కాదు.పోతునూరు గ్రామం లో వారం రోజుల క్రితం మండలంలో పలు గేదెలు, ఆవుల పై కుక్కలు దాడి చేశాయి. ఆరునెలలు క్రితం బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తుడుం నరేందర్ కుక్క కాటుకు మృత్యు వాత పడ్డాడు. ఇంకా అనేక గ్రామాల్లో వృద్ధులు, మహిళలు, చిన్నారులు గయాల పాలయ్యారు. దీంతో మండలం ప్రజలు కుక్కలు అంటేనే భయ బ్రాంతులు చెందు తున్నారు. పలు గ్రామాల్లో వీధి దీపాలు సైతం సరిగా లేకపోవడంతో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి .పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారి పై దాడికి పాల్పడుతుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

20 కుక్కలు దాడి చేసి మేకలను చంపి తిన్నాయి....

దండు శంకరమ్మ-బట్టుగూడెం

ఇంటి వెనుకాల కట్టేసి ఉంచాం. ఊర్లో పని ఉంటే వెళ్లాను. ఒకే సారి 20 కుక్కలు దాడి చేసి మూడు మేకలను చేంపేసాయి. చూసిన వారు చెప్పడం తో ఇంటికి వచ్చి చూడగానే మేకలను చేంపి తింటున్నాయి. వాటిని వెళ్లగొట్టబోతే నావెంట పడ్డాయి. ఇంట్లోకి వెళ్లి తలుపు వేసుకున్న.

యాంటి రేబిస్ టీకాలు అందుబాటులో....

డాక్టర్ నగేష్, మండల వైద్యాధికారి, పెద్దవూర

మండల కేంద్రం లోని ప్రభుత్వాస్పత్రిలోయాంటీ రేబిస్ టీకాలు అందు బాటులో ఉన్నాయి. కుక్క కరిచిన వెంటనే సమీపంలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాలి. కుక్క కరిస్తే మూడ నమ్మకాల వైపు వెళ్లవద్దు నేరుగా ఆస్పత్రికి రావాలి.ఈమధ్యన కుక్క కాటు కేసులు ఎక్కువగా వస్తున్నాయి.

ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తాం

-ఎంపీడీఓ మహ్మద్ హాఫిస్ ఖాన్,పెద్దవూర

మండలంలోని కుక్కల బెడద నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ విషయాన్ని పై అధికారుల వరకు తీసుకెళ్లి తగిన న్యాయం చేసేలా చూస్తాం. కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

లారీ ఢీకొని మహిళా మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



లారీ ఢీకొని మహిళ మృతిచెందిన ఘటన బుధవారం పట్టణకేంద్రంలోని చౌరస్తా సెంటర్లో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే కోల్ ముంతల పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని రాముని గుండ్ల తండాకు చెందిన రామావత్. చిన్ని వైఫ్ ఆఫ్ రామచంద్ (42). బుధవారం సాయంత్రం ధర్మేశిపురం గ్రామంలో బంధువులు నిర్వహించే శుభకార్యానికి వెళ్లేందుకు స్వగ్రామం నుంచి కొండమల్లేపల్లికి వచ్చింది. చౌరస్తా సెంటర్ సర్కిల్ మీదుగా నల్లగొండ రోడ్డు వైపునకు రోడ్డు దాటుతున్న సమయంలో లారీ దేవరకొండ రోడ్డు వైపు నుంచి నాగార్జునసాగర్ రోడ్డు వైపునకు టర్నింగ్ అవుతున్న సమయంలో మహిళలకు లారీ తగిలింది. మహిళ లారీ వెనక టైరు కింద పడడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి వచ్చి మహిళా మృతదేహాన్ని 108 అంబులెన్స్‌లో దేవరకొండ మార్చురీకి తరలించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు, భర్త ఉన్నారు. భర్త రామ్ చంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

26న సాధారణ సమావేశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈనెల 26న మధ్యాహ్నం మూడు గంటలకు మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశాన్ని చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముసాబ్ హ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరు కవాలని కోరారు.

స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

ఐఏఎస్ పోస్టులలో సివిల్ సర్వీస్ నియామకాల్లో అంగవైకల్యం ఉన్న వారిని పరిగణనలోకి తీసుకోరాదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై ఐటి యాక్ట్ కింద దివ్యాంగుల చట్టపరంగా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వికలాంగుల జిల్లా అధ్యక్షులు జెల్లా. నర్సింహా గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో చర్య తీసుకోవాలని ఏ ఎస్సై చంద్రారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివక్షకు గురవుతున్న వికలాంగులపై ఆమె అన్న మాటలు మరింత కుంగదీశాయని, చట్ట వ్యతిరేకంగా, కించపరుస్తూ ఆమె మాట్లాడారని విమర్శించారు. తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, వికలాంగులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీఎస్ నాయకులు రాష్ట్ర నాయకులు చీమల వెంకటేష్, కాంగ్రెస్ యువ నాయకులు గోవిందు యాదగిరి ధర్మానాయక్ , జమ్లా నాయక్, నర్రావుల నరేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర జగన్ మాదిగ, నియోజకవర్గ అధ్యక్షులు సండే ఏసు, బూర నరసింహ, ఆదిమల్ల శేఖర్, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఆరె కంటి మురళి , మధు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

స్మితా సబర్వాల్‌ను వెంటనే డిస్మిస్ చేయాలి

నిడమనూరు: సకలాంగులతో పాటు వికలాంగులు కూడా సమానంగా ఉండాలని భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి సమాన హక్కుల్ని భారత రాజ్యాంగాన్ని తెలపడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొజ్జ చిన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన కార్యకర్తల సమావేశం లో పాల్గొని మాట్లాడారు. సమానంగా అన్ని వర్గాలకు సమానత్వంతో పని చేసే ఐఏఎస్ అధికారులలె ఈ విధంగా మాట్లాడడం బాధాకరంగా ఉందని ఆర్థిక విద్య ఉద్యోగ సామాజిక రంగాల్లో సకలాంగుల్లో ఉండే సామర్థ్యం వికలాంగులకు కూడా సమానంగా ఉండాలని అది సాధ్యమవుతుందని వారి యొక్క ఆత్మ సైర్యాన్ని పెంపొందించే భారతదేశ సర్వీసులో ఉన్న ఐఏఎస్ అధికారి అయినా స్మిత సబర్వాల్ ఈ విధంగా మాట్లాడి వికలాంగుల సమాజాన్ని అవమానించడం సరైంది కాదని గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో డిమాండ్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని బహిరంగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల మందకృష్ణ మాదిగ నాయకత్వం లో వికలాంగుల తో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొజ్జ శేఖర్ బొజ్జ కృష్ణ రావులపాటి వెంకన్న బొజ్జ ఏసు తదితరులు పాల్గొన్నారు.

స్మిత సబర్వాల్ పై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

వికలాంగులపై ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని రాష్ట్ర దివ్యాంగ ఫెడరేషన్ అధ్యక్షులు కోల సైదులు కోరారు. బుధవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగులైన స్టీఫెన్ హాకింగ్, హెలెన్ కిలర్, లూయిస్ బ్రెయిలీ ఎంతోమంది అపర మేధావులు అన్నారు. దివ్యాంగుల పట్ల ఐఏఎస్ ఆఫీసర్ వివక్ష చూపడం సరైనది కాదన్నారు. దివ్యంగులకు శారీరక వైకల్యం తప్ప మానసిక వైకల్యం లేదన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యంగా జేఏసీ నాయకులు దైద శ్రీకాంత్, అహ్మద్ ఖాన్, సురేష్ ,వెంకటేష్ గౌడ్, సైదులు మదన్, సలీం, లక్ష్మీనారాయణ, పద్మ ,రాంబాబు ,భారతమ్మ, అయేషా, నసీరుద్దీన్ ,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కంపోస్టు ఎరువు తయారీ పై శిక్షణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

క్లీన్ హెూం -గ్రీన్ హోం ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మనిరాజు ఆధ్వర్యంలో, మండల పరిధిలోని ఏపీ లింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల సహకారంతో బుధవారం కంపోస్టు ఎరువు తయారీ విధానంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశయ్య మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడి పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయనానరు. పంటలకు సేంద్రియ ఎరువులు వాడి భూసారం కాపాడడంతో పాటు కలుషితం లేని ఆహార పంటలు పండించి ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద పద్మావతి ఆర్ సత్యనారాయణ, వై సత్యనారాయణ, డి భాస్కర్, పాఠశాల విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో గిరిజనులకు అన్యాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెలు గారడి చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం (టీ జి ఎస్)రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో ఆరోపించారు. గిరిజన సంక్షేమానికి కేవలం 539 కోట్లను మాత్రమే ఇచ్చి ఈ ఏడాది బడ్జెట్లో 13 వేల కోట్లు కేటాయించిందని చెప్పడం గిరిజనులను మోసం చేయటమే అన్నారు. గిరిజన తెగల్లో నిరుద్యోగం,ఉపాధి లేమి తీవ్రస్థాయిలో పెరిగిన నేపథ్యంలో వారికి ఎన్ఎస్ఎఫ్డీసి ద్వారా ఆర్థిక అభివృద్ధికి రుణాలు ఇచ్చి తోడ్పడాల్సిన కేంద్ర ప్రభుత్వం అరకొర నిధులతో మరింత పేదరికంలోకి నెట్టే విధంగా ఉందన్నారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం భవనాలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకుండానే బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.

డ్రగ్స్ పైన విద్యార్థులకు పోలీసుల అవగాహన

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నిషేధిత గంజాయి, గుట్కా ,డ్రగ్స్, సైబర్ క్రైమ్ వంటి విషయాల పై పట్టణంలోని మెటిల్డ హైస్కూల్ నందు విద్యార్థులకు బుధవారం సీఐ ధనుంజయ గౌడ్ అవగాహన కల్పించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు గురికావద్దన్నారు. డ్రగ్స్ వాడినా, విక్రయించిన అలాంటి వారిపై చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామ్మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

26న చలో అసెంబ్లీ

నవతెలంగాణ-డిండి

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 26న చలో ఇంద్ర పార్క్ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సాధారణంగా మరణించిన కార్మికులకు 5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికునికి 10లక్షలు, పెళ్లి కానుక లక్ష రూపాయలు, ప్రసు తి సహాయము 50 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి. లింగమయ్య, ఏఐటీయూసీ నాయకులు విద్యాసాగర్, డిండి పట్టణ అధ్యక్షుల బి.సాయిలు, ఆరెకంటి నరసింహ్మా, సిహెచ్. వెంకటయ్య, బి. రాములు, పరశురాం, గంగయ్య, నరేందర్, మల్లయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు మొండి చేయి చూపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణపై చూపిన విద్వేషాన్ని నిరసిస్తూ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ నిన్న కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు న్యాయం జరుగుతుందని, తెలంగాణకు వాటా ప్రకారం కేంద్ర బడ్జెట్ కేటాయిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకొని ఎదురుచూసిన తెలంగాణ ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్,పిడమర్తి లింగన్న, ఐఎఫ్టియు ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు,పిడిఎస్యు జిల్లా నాయకులు విజయ్ రెడ్డి, గణేష్,పద్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మిర్యాలగూడ



నల్లగొండ

నవతెలంగాణ -మిర్యాలగూడ

బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ . కల్వకుంట్ల తారక రామారావు 48 వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగములో కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత కేటీఆర్ దే అన్నారు. రాబోయే కాలములో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో కీలక భూమిక పోషించాలన్నారు. ఈ కార్యక్రమములో డీసీఎంఎస్ నల్లగొండ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ బైరం సంపత్ (బుచ్చయ్య), వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, పార్టీ మండలాధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మాజీ రైతు బంధు సమితి మెంబర్ చౌగాని బిక్షం గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ వెలిచెటి రామకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్, సీనియర్ నాయకులు ఎండి. కరీం, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, మహిళా మైనారిటీ నాయకులు ఎండి. షెహనాజ్ బేగం, కౌన్సిలర్లు సాదినేని స్రవంతి శ్రీనివాస రావు, తదితరులు ఉన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, జెడ్పీ మాజీ ఛైర్మెన్‌బండ నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్యతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, రాష్ట్ర కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ లు చీర పంకజ్ యాదవ్,బొర్ర సుధాకర్, మాజీ ఆర్ఓ మాలే శరణ్యా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, నారబోయిన బిక్షం, జమాల్ ఖాద్రి, కొండూరి సత్యనారాయణ, యడవెల్లి సింగిల్ విండో ఛైర్మెన్ దోటి శ్రీనివాస్, వనపర్తి జ్యోతి, కౌన్సిలర్ మారగోని గణేష్, పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మండల అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : బీఆర్ఎం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మాజీ జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, నాయకులు సోమ యాదగిరి, తక్కెళ్ళపల్లి ప్రభాకర్‌రావు, కొప్పుల ప్రదీప్ రెడ్డి, పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, నడికుడి వెంకటేశ్వర్లు, దైద పరమేశం, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : బీఆర్ఎస్ కార్యనిర్వాహణ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా పట్టణ కేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో కేటీఆర్ పేరు మీద అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయం ముందు కేక్ కట్ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కౌన్సిలర్ శేపూరి రవీందర్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, పిఏసిఎస్ వైస్ ఛైర్మెన్ మెండే సైదులు, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, రుద్రవరం యాదయ్య ,కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెదవూర : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు బుధవారం మండల కేందంలో మండల అధ్యక్షులు జాటావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పొదిల శ్రీనివాస్,శ్రీకర్,కొండల్ రావు,ఎస్టి సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్,రాజేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ తరి వెంకటయ్య,రాజేష్, ఉన్నారు.

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కేక్ కటింగ్ చేసి కెటిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయడంలో కేటీఆర్ ఎప్పుడూ ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, మేకల రాజిరెడ్డి, సత్తిరెడ్డి యానాల అశోక్ రెడ్డి, మల్గ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణా సంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీపట్టణ అధ్యక్షులు కొత్త పార్టీ సతీష్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, కోడి వెంకన్న, శిరంశెట్టి శ్రీధర్ బాబు, బొడ్డు సతీష్, సుదర్శన్, వెంకన్న, ఇడికోజు నాగరాజు పున్న సైదులు, గండూరి నగేష్, , తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కేటీఆర్ పుట్టినరోజు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం ఆసుపత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, జిల్లా నాయకులు దూపటి రవీందర్, మోడెపు సురేందర్, కందుకూరి బాబు, కందుకూరి ప్రవీణ్, ఆనగందుల మల్లేష్, ఎర్ర శ్రీనివాస్ దయా యాదవ్, కొర్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

నూతనకల్ : బీఆర్ఎస్ రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకారామారావు జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల బాబురావు,బత్తుల విద్యాసాగర్, రేసు వెంకటేశ్వర్లు, మొగుళ్ళ వెంకన్న,మహేశ్వరం మల్లికార్జున్, వెంకన్నమూరగుండ్ల సైదులు, వీరమల్ల యాదగిరి, సంపత్ , మహేష్, సురేష్,వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణపరిధిలోని కొమరబండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్ డే సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు మామిడి రామారావు విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు,పెన్సిల్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకటేశ్వర్లు, చాటు మురళి,షేక్ నాగులు, వీరబాబు, సీతయ్య,బొల్లం ఉపేందర్, రాయపూడి గోపయ్య వెంకటయ్య, అఖిల్, కార్తిక్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు:బీఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల కు సమన్వయం జరిగిందని డీఎల్‌డీఏ మాజీ జిల్లా డైరెక్టర్ కస్తూరి నరసయ్య అన్నారు. మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు పీఏసీఎస్‌ఛైర్మెన్ అలసకాని జనార్దన్, మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ అంబాల వెంకటేశ్వర్లు షేక్ పాషా అంబాల రాంబాబు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:పట్టణ పరిధిలోని దుర్గాపురంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు.ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుక్కడపు బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ, ముస్లిం మైనార్టీ, కార్మిక విభాగం నాయకులు షేక్ నయీమ్, మామిడి రామారావు, చింతల నాగేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, ముత్తవరపు రమేష్, సాదిక్, సైదులు, నల్ల భూపాల్‌రెడ్డి, మాదాల ఉపేందర్, షాకీర్, అబ్బూ, అభిదర్ నాయుడు, బాదే రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీటితో చెరువులు నింపాలని నేరేడుచర్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు కోరారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ ఛైర్మెన్ చందమళ్ళ జయ బాబు,మాజీ ఎంపీపీ చిన్నబోయిన సైదులు,మాజీ మార్కెట్ ఛైర్మన్,నాగెండ్ల శ్రీధర్ బాబు,మండల పార్టీ అధ్యక్షులు, అరిబండి సురేష్ బాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి,చిత్తలూరు సైదులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రాపోల్ నవీన్, తాళ్లూరి సాయిరాం,మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గుర్రం మార్కండేయ,అనంతు శ్రీనివాస్‌గౌడ్, ఇంజమూరి రాజేష్, ఇంజమూరి రాములు. చిట్యాల శ్రీను, మర్రు శీను పాల్గొన్నారు.

చింతపల్లి : యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ చిరకాలం ప్రజాసేవలో సేవ కొనసాగాలని బీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రములో మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కటింగ్ చేసి ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,నాయకులు నట్వ గిరిధర్,ఎల్లంకి అశోక్,అక్రం యాదవ్, మర్రు రామారావు,కాయితి బచ్చిరెడ్డి, రమావత్ కొండల్ నాయక్, దండేటికార్ ప్రసాద్,శంకర్ నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.